## జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు 22లోగా సమర్పించాలి

9లో...




# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19, డిసెంబర్ 2025 16 పేజీలు


# మందులు మోసాలు

అడ్డగోలుగా ఔషధ వ్యాపారం.



## షాపుల్లో బినామీల దందా..

2లో..

- ఫిజీషియన్ శాంపిళ్లు, కాలం చెల్లిన మందుల విక్రయాలు.
- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు.
- నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు.
- కానరాని ఫార్మసిస్టురోగుల ప్రాణాలతో చెలగాటం.

.గోదావరిఖని ,ప్రభాతవార్త: .....

జిల్లాలో ఔషధ వ్యాపారం ప్రమాద మలుపు తిరుగుతోంది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మడం సాధారణమైపోయింది. చిన్న జ్వరమని, తలనొప్పని, దగ్గని చెప్పగానే యాంటీబయోటిక్స్ నుంచి శక్తివంతమైన స్టెరాయిడ్ల వరకు కౌంటర్‌పైకి వచ్చేస్తున్నాయి. చట్టాలు ఉన్నా అమలు కనిపించడంలేదు.

నియంత్రణలేని ఈ అడ్డగోలు వ్యవహారం చివరికి రోగుల ప్రాణాలతో చెలగాటంగా మారింది.....

ప్రిస్క్రిప్షన్ అంటే లెక్కే లేదు...డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం షెడ్యూల్ 'హెచ్', 'హెచ్-I', 'ఎక్స్' కేటగిరీలకు చెందిన మందులు తప్పనిసరిగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తోనే విక్రయించాలి. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది.



## మరోసారి పేలిన తూటా

2లో...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దేశంలో మావోయిస్టు పార్టీ తో పాటు ఇతర విప్లవ పార్టీల వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్న భావనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరి I న ఆపరేషన్ కగార్ (ఆఖరి పోరాటం) ప్రారంభించి 2025 సంవత్సరం ముగుస్తున్నప్పటికీ ఉత్తర భారతంలోని మావోయిస్టు పార్టీ ప్రాభల్యం కొనసాగుతున్న ఆరు రాష్ట్రాల పరిధిలో నిత్యం ఏదో ఒక చోట పోలీసులకు, మావోయిస్టు లకు మధ్యన ఎన్ కౌంటర్ ల పరంపర కొనసాగుతూనే ఉన్నది.




## ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు వివరించాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

8లో...



# రాష్ట్ర ప్రజలు మరోసారి కాంగ్రెస్‌కు మద్దతు



## ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

2లో..

ధర్మపురి,ప్రభాతవార్త.

ప్రభుత్వం ఒకవైపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, మరోవైపు రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న విషయాలను గమనించిన ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించి, మరోసారి కాంగ్రెస్ కు మద్దతు తెలిపారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# అడ్డగోలుగా ఔషధ వ్యాపారం.

**ఫిజీషియన్ శాంపిళ్లు, కాలం చెల్లిన మందుల విక్రయాలు.**

**ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు.**

**నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు.**

**షాపుల్లో బినామీల దందా..**

**కానరాని ఫార్మసిస్టురోగుల ప్రాణాలతో చెలగాటం.........**

*.గోదావరిఖని ,ప్రభాతవార్త: .....*

జిల్లాలో ఔషధ వ్యాపారం ప్రమాదకర మలుపు తిరుగుతోంది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మడం సాధారణమైపోయింది. చిన్న జ్వరమని, తలనొప్పని, దగ్గని చెప్పగానే యాంటీబయోటిక్స్ నుంచి శక్తివంతమైన స్టెరాయిడ్ల వరకు కౌంటర్‌పైకి వచ్చేస్తున్నాయి. చట్టాలు ఉన్నా అమలు కనిపించడంలేదు. నియంత్రణలేని ఈ అడ్డగోలు వ్యవహారం చివరికి రోగుల ప్రాణాలతో చెలగాటంగా మారింది.....

ప్రిస్క్రిప్షన్ అంటే లెక్కే లేదు...

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం షెడ్యూల్ 'హెచ్', 'హెచ్-1', 'ఎక్స్' కేటగిరీలకు చెందిన మందులు తప్పనిసరిగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తోనే విక్రయించాలి. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. జిల్లాలోని అనేక మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ అడగకుండానే యాంటీబయోటిక్స్, బీపీ, షుగర్, నిద్ర మాత్రలు కూడా ఇచ్చేస్తున్నారు."ఇదే మందు గతసారి వాడా" అన్న ఒక్క మాటతోనే మందుల ప్యాకెట్ చేతిలో పెట్టేస్తుండటం ఆందోళనకరం.....

ఫిజీషియన్ శాంపిళ్ల బహిరంగ విక్రయాలు....

'నాట్ ఫర్ సేల్' అని ముద్రించిన ఫిజీషియన్ శాంపిళ్లు మెడికల్ షాపుల షెల్ఫ్‌లపై దర్శనమిస్తున్నాయి. ఇవి వైద్యులకు ఉచితంగా ఇవ్వాల్సినవి. కానీ కొన్ని చోట్ల అవే అమ్మకానికి పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది చట్టవిరుద్ధమే కాకుండా, నాణ్యత, నిల్వకాలం విషయంలోనూ ప్రమాదకరం. ఎందుకంటే ఈ శాంపిళ్లు సరైన స్టోరేజ్ లేకుండా చేతులు మారుతుంటాయి....

కాలం చెల్లిన మందుల విక్రయాలు....

మరోవైపు ఎక్స్‌పైరీ డేట్ దాటిన మందులు రోగుల చేతుల్లోకి వెళ్లుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ప్యాకెట్‌పై తేదీ చెరిగిపోయేలా చేయడం, స్టిక్కర్లు అంటించడం, లేదా పాత స్టాక్‌ను కొత్తదానితో కలిపి అమ్మడం వంటి మోసాలు జరుగుతున్నాయని వినిపిస్తోంది. కొన్నిసార్లు రోగి ఇంటికి వెళ్లి గమనిస్తేనే మందు కాలం చెల్లిందని తెలుస్తోంది. అప్పటికే ఆ మందు శరీరంలోకి వెళ్లి ఉంటే జరిగే నష్టం ఎవరిది?...

నామమాత్ర తనిఖీలు...

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు పేరుకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలకోసారి, లేదా ఫిర్యాదు వచ్చినప్పుడే కొన్ని షాపులకు వెళ్లడం, ముందస్తు సమాచారం ఇచ్చే తనిఖీలు జరగడం వల్ల అసలు అక్రమాలు బయటకు రావడంలేదని ఆరోపణ. నమూనాలు తీసుకున్నా, నివేదికలు రావడానికి నెలలు పట్టడం, చర్యలు ఆలస్యం కావడం వల్ల దందా యథావిధిగా కొనసాగుతోంది......

షాపుల్లో బినామీ దందా.....

చట్టప్రకారం ప్రతి మెడికల్ షాప్‌లో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. కానీ వాస్తవంగా చాలా షాపుల్లో ఫార్మసిస్టు పేరు మాత్రమే బోర్డుపై ఉంటుంది. కౌంటర్ వద్ద మాత్రం అనుభవం లేని వ్యక్తులు, బినామీలు మందులు ఇస్తున్నారు. ఫార్మసిస్టు నెలకు ఒకసారి సంతకం పెట్టి వెళ్లిపోతున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇది రోగుల భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతోంది......

అడ్డగోలుగా ఔషధ వ్యాపారం.....

లైసెన్సుల అద్దె, నిబంధనల ఉల్లంఘన, బిల్లింగ్ లేకుండా అమ్మకాలు!!ఇవన్నీ కలిసి ఔషధ వ్యాపారాన్ని అడ్డగోలుగా మార్చేశాయి. స్టాండర్డ్ కంపెనీల మందులు పక్కకు పోతుండగా, తక్కువ ధర పేరుతో నాసిరకం, అనుమానాస్పద మందులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. లాభాల కోసం నిబంధనలను తుంగలో తొక్కే ధోరణి రోజురోజుకీ పెరుగుతోంది........

రోగుల ప్రాణాలపై ప్రభావం.....

ఈ అక్రమాల ప్రభావం నేరుగా రోగుల ఆరోగ్యంపై పడుతోంది. సరైన మోతాదు తెలియకుండా మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్, అలర్జీలు, కాలేయం-కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యాంటీబయోటిక్స్‌ను ఇష్టానుసారంగా వాడటం వల్ల డ్రగ్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఇది రేపటి తరానికి ముప్పుగా మారనుంది....

ప్రభుత్వ ఆదాయానికి గండి....

అక్రమ విక్రయాలు, బిల్లింగ్ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల పన్ను నష్టం జరుగుతోంది. జీఎస్టీ ఎగవేతతో పాటు లైసెన్స్ ఫీజులు కూడా సక్రమంగా చెల్లించని పరిస్థితులు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులు మందుల కొరతతో సతమతమవుతుంటే, మరోవైపు ప్రైవేట్ మార్కెట్‌లో ఈ దందా రాజ్యమేలుతోంది.....

ఎవరి బాధ్య?..

.డ్రగ్ కంట్రోల్ శాఖ, ఆరోగ్య శాఖ, వాణిజ్య పన్నుల శా!!ఖలన్ని ఉన్నా సమన్వయ లోపం కనిపిస్తోంది. తనిఖీలు కఠినంగా, నిరంతరంగా జరిగితేనే పరిస్థితి మారుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే వైద్యులు, ఫార్మసిస్టులు తమ నైతిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది....

ఏం చేయాలి?...

.ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన శిక్షలు విధించాలి.ఫిజీషియన్ శాంపిళ్లు, ఎక్స్‌పైరీ మందుల విక్రయాలపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి.ప్రతి షాపులో ఫార్మసిస్టు హాజరు ఉండేలా బయోమెట్రిక్ పర్యవేక్షణ అమలు చేయాలి.ప్రజల్లో అవగాహన పెంచి, తప్పు జరిగితే ఫిర్యాదు చేసే విధానం సులభతరం చేయాలి.....

మేల్కొనే వేళ ఇదే.....

.వైద్యం సేవగా ఉండాల్సిన రంగం, లాభాల కోసం ప్రాణాలతో ఆడుకునే స్థాయికి దిగజారితే సమాజం మొత్తం నష్టపోతుంది. ఇప్పటికైనా అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే, ఈ అడ్డగోలు ఔషధ వ్యాపారం మరింత వేళ్లానుకుంటుంది.ప్రజారోగ్యం కాపాడాలంటే!!చట్టం కఠినంగా అమలవ్వాల్సిందే!

# రాష్ట్ర ప్రజలు మరోసారి కాంగ్రెస్ కు మద్దతు తెలిపారు.

## ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

*ధర్మపురి,ప్రభాతవార్త.*

ప్రభుత్వం ఒకవైపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, మరోవైపు రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న విషయాలను గమనించిన ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించి, మరోసారి కాంగ్రెస్ కు మద్దతు తెలిపారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులను గురువారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ పరిధిలో 140 గ్రామ సర్పంచ్ లకు గాను 109 మంది కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు విజయం సాధించారని, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు సంక్షేమ పథకాలను నెరవేర్చడం జరిగిందని, మరో రెండు పథకాలను సైతం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బురద చల్లేందుకు ప్రయత్నించినప్పటికీ, ప్రజలు వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ వైపు నిలబడ్డారని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని, అందుకు తన వంతు ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు బాధపడాల్సిన అవసరం లేదని, పార్టీలో వారికి సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి, సింహరాజు ప్రసాద్, రఫీయొద్దీన్,సుముక్,స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయి, బొల్లారపు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పేలిన తూటా

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

దేశంలో మావోయిస్టు పార్టీ తో పాటు ఇతర విప్లవ పార్టీల వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్న భావనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరి 1 న ఆపరేషన్ కగార్ (ఆఖరి పోరాటం) ప్రారంభించి 2025 సంవత్సరం ముగుస్తున్నప్పటికీ ఉత్తర భారతంలోని మావోయిస్టు పార్టీ ప్రాభల్యం కొనసాగుతున్న ఆరు రాష్ట్రాల పరిధిలో నిత్యం ఏదో ఒక చోట పోలీసులకు, మావోయిస్టు లకు మధ్యన ఎన్ కౌంటర్ ల



పరంపర కొనసాగుతూనే ఉన్నది. అందులో భాగంగానే గురువారం ఉదయం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగన మరుగు అటవీ ప్రాంతాలో పోలీసు భద్రత బలగాలకు మావోయిస్టులకు మధ్య అరగంట పాటు ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. కాల్పులు ఆగిపోయిన అనంతరం ఆ ప్రాంతంలో పరిశీలించగా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుదేహాలను పరిశీలించిన అనంతరం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మడవి జోగ అలియాస్ మున్నా అలియాస్ జగత్ ఏసిఎం, కిష్టారం ఏరియా కమిటీ కమాండర్ కాగా, రెండోవ వ్యక్తి సోది బండి ఏసీఎం కిష్టారం ఏరియా కమిటీ నాయకుడు, మరో నక్సలైట్ నొప్పో బజ్జీ (మహిళ) ఏసిఎం కిష్టారం ఏరియా కమిటీకి చెందిన వారుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల వద్ద మూడు అధునాతన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, కిట్ బ్యాగ్లు, పార్టీ సాహిత్యం లభించినట్లు పోలీసు అధికారులు పొద్దుపోయాక మీడియాకు వెల్లడించారు.

# పల్లె నేస్తం పరి సమాప్తం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

పంచాయతీ ఎన్నికలతో పల్లె నేస్తం రాజకీయ పోరు ముగిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగించినప్పటికీ, పలు మండలాల్లో బీఆర్ఎస్ ఊహించని స్థాయిలో జోరు చూపి అధికార పార్టీకి గట్టి సవాలు విసిరింది. ఇక బీజేపీ ఉనికి మాత్రం నామమాత్రంగానే పరిమితమైంది.

అంకెల్లో స్పష్టమైన తీర్పు...

ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిధిలోని 73 మండలాల్లో మొత్తం 1782 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 1779 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. వివిధ కారణాలతో మూడు గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిలిచిపోయాయి.

వెలువడిన ఫలితాల్లో...

కాంగ్రెస్ 1136 స్థానాలు,బీఆర్ఎస్ 475 స్థానాలు,సీపీఐ, సీపీఎం, ఇతరులు 145 స్థానాలు,బీజేపీ కి 22 స్థానాలుఈ ఫలితాలు గ్రామస్థాయిలో కాంగ్రెస్‌కు ఇంకా పట్టు ఉందని సూచించినప్పటికీ, బీఆర్ఎస్ తిరిగి బలపడుతున్న సంకేతాలను కూడా స్పష్టంగా చూపుతున్నాయి.

హస్తం హవా.. కానీ పూర్తి ఆధిపత్యం కాదు..

అధికార పార్టీగా కాంగ్రెస్ గ్రామపంచాయతీల్లో ఎక్కువ స్థానాలు దక్కించుకున్నా, అనేక చోట్ల గెలుపు తేడా స్వల్పంగా ఉండడం విశేషం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పల్లె అభివృద్ధి హామీలు కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి. అయితే అభ్యర్థుల ఎంపికలో లోపాలు, అంతర్గత విభేదాలు కొన్ని మండలాల్లో పార్టీకి నష్టం తెచ్చాయి.

బీఆర్ఎస్ జోరు ...

ఎన్నికల ముందు పెద్దగా హడావిడి చేయని బీఆర్ఎస్, క్షేత్రస్థాయిలో గట్టి వ్యూహంతో ముందుకెళ్లింది. గతంలో గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్, మాజీ ప్రజాప్రతినిధుల ప్రభావం, అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు బలంగా మారాయి. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో కాంగ్రెస్ 14 స్థానాలు కైవాసం చేసుకుంటే అదే తరహాలో బిఆర్ఎస్ 14 స్థానాలు, ఆత్మకూరు మండలంలో 13 స్థానాలు కాంగ్రెస్ కైవాసం చేసుకుంటే 9 స్థానాలు బిఆర్ఎస్, రాజపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ 10 స్థానాల కైవాసం చేసుకుంటే అదే బిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలకు కైవాసం చేసుకుంది .పోచంపల్లి మండలంలో 10 స్థానాలను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటే 9స్థానాలను బిఆర్ఎస్ కైవాసం చేసుకుంది .అదే వలిగొండ మండలంలో అధికార పార్టీ 17 స్థానాల కైవాసం చేసుకుంటే బీఆర్ఎస్ పార్టీ మరో అడుగు ముందుకు వేసి18 స్థానాలను కైవాసం చేసుకుంది. గుండాల మండలంలో 10 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటే అదే స్థాయిలో బిఆర్ఎస్ అధిష్టానం కైవాసం చేసుకుంది.

# వీణవంక మండల కేంద్రంలో పెను ప్రమాదం...

## - ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఇసుక లారీ..!

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో ఇసుక లారీల అరాచకం పతాక స్థాయికి చేరింది. మామిడాలపల్లి గ్రామ సమీపంలో ఇసుక లారీ వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా, పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మామిడాలపల్లి మీదుగా జమ్మికుంటకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మానేరు వాగు నుంచి అతివేగంగా, అడ్డగోలుగా ఇసుకను తరలిస్తున్న లారీ... ఎదురుగా వస్తున్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు కిటికీ అద్దాలు పగిలి లోపల ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదంపై స్థానిక గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానేరు వాగు నుంచి నిత్యం వందలాది లారీలు అక్రమంగా ఇసుకను



తరలిస్తున్నారని, వీటి వల్ల గ్రామంలోని రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరగాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు. కేవలం రాత్రి వేళల్లోనే తిరగాల్సిన లారీలు, అధికారుల అండదండలతో పట్టపగలే ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి గ్రామస్తుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## చెడు వ్యసనాలకు బానిసై యువకుడి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పినమల్ల సాయికిరణ్ (24) అనే యువకుడు చెడు అలవాట్లకు బానిసై, పోలీసుల కేసుల భయంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు గురువారం తెలిపారు. మాన కొండూరు సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన సాయికిరణ్ గతంలో చెడు అలవాట్లకు లోనై, గంజాయి కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. ఇటీవల బేలు పై ఇంటికి వచ్చినప్పటినుండి మానసికంగా లోనై ఇంట్లో ఎవరు లేని సమ యంలో చేతుపై కత్తితో కోసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు. సాయికిరణ్ మెడకు నల్లటి గాట్లు కనిపించడంతో పోలీసులు అనుమానంతో పలుమార్లు విచారణ చేపట్టారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు



ప్రమాదంలో బండారి దామోదర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గురువారం తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడు దామోదర్ మామిడాల పల్లిలో ఉపాధ్యాయునిగా విధులు ముగించుకొని కరీంనగర్ కు తన బైక్ పై వెళ్తుండగా మండల కేంద్రంలోని నూతన ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద తన బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలై రోడ్డుపై పడి ఉన్న ఉపాధ్యాయుడిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మానకొండూరు సిఐ సంజీవ్ వెల్ది నుండి వెల్ది నుండి మానకొండూరుకు వెళ్తుండగా రోడ్డుపై పడి ఉన్న ఉపాధ్యాయుని సిఐ స్వయంగా లేపి 108 వాహనంలోకి ఎక్కించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిప్పన్నపేటకి చెందిన ఏనుగుల గంగన్న తల్లి ఏనుగుల ఎంకవ్వ గురువారం మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపి అనంతరం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కోడిపెల్లి సురేష్ తండ్రి కోడిపెల్లి భూమయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట.తిమ్మాపూర్ గ్రామ నాయకులు, నాయకులు,తదితరులు ఉన్నారు.

## ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు గురువారంతో వైభవంగా ముగిసాయి.నవంబర్ 25 తేదీన ప్రారంభమైన మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలు ఏడువారాల పాటు గణంగా భక్తులు బోనాలు తీసి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.గురువారం చివరి రోజు సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజేందర్ వైదిక నిర్వహణలో చండీ యాగం నిర్వహించారు. గురువారం తో జాతర ఉత్సవాలు ముగిశాయి . జాతర ఉత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు నిర్వహించి న పోలీసు సిబ్బందికి,సేవలు అందించిన వివిధ శాఖల సిబ్బందికి ఆలయ అధికారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ముద్దం విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, భక్తులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ఒకరిపై కేసు నమోదు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం రేణికుంట లో ఎలాంటి అనుమతిలేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ తమ్మనవేణి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన దమ్మని అరవింద్(20)అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు. గత కొద్ది కాలంగా కుటుంబ సభ్యులతో కరీంనగర్ లో నివాసముంటున్న అరవింద్ తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పేర్కొన్నారు.ఆత్మ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్ ఐ తెలిపారు.

## వలస కార్మికుడి ఆత్మహత్య

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద గల రేకుల ఇంట్లో ఉత్తరప్రదేశ్ కు చెందిన వలస కార్మికుడు సన్నీ సహని (25) అనేవ్యక్తి బుధవారం రాత్రి ఇంటి ముందు గల రేకుల షెడ్డుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థాని కులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్కు చెందిన వలస కార్మికుడు సన్నీ సహని రుద్రంగిలో పెంటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి తను కిరాయి ఉంటున్న రేకుఇంట్లో ఇంటి ముందు గల రేకుల షెడ్డుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. గురువారం ఉదయం చుట్టూ ప్రక్కల కాలనీ వాసులుగమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చెరుకొని మృతికి గల వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## జోగాపూర్‌లో యువతీ అదృశ్యం

కేసు నమోదు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన (23) సంవత్సరాల యువతీ అదృ శ్యమైనట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. జోగాపూర్ గ్రామానికి చెందిన పులి పద్మ, శ్రీనివాస్ దంపతుల కుమార్తె గురువారం రాత్రి 12:30 సమయంలో ఇంట్లో నుండి వెళ్ళిపో యిందని. ఇదే గ్రామానికి చెందిన మామిడి ప్రవీణ్ అనే యువకుడు తమ కూతుర్ని తీసుకెళ్లినట్లు అనుమానం ఉందని తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ ఐ తెలిపారు.

## వెల్లుల్లలో జ్వరంతో బాలుడి మృతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన బంటు గంగాధర్ పద్మ ల ఒక్కగానొక్క కుమారుడు బంటు శివ(8)జ్వరం బారిన పడి, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే.. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. శివ అనే బాలుడికి ఇటీవల స్వల్ప జ్వరం రావడంతో మెటు పల్లి పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినా ఫలితం లేకపో వడంతో..జ్వరం తీవ్రంగా వచ్చి బాలుడు కోమాలోకి వెళ్ళిపోయాడు.దీంతో నిజామాబాద్ లో చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్న తరుణంలో బాలుడు మృతి చెందాడని తెలిపారు. బంటు గంగాధర్ నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స అందించలేక..ఆర్థిక సహాయం కోసం ఆర్థించినా ఫలితం లేకపోయింది. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# యువత ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల.**

**ఎమ్మెల్యే సహకారంతోటీ హబ్ సందర్శనకు కోరుట్ల, విద్యార్థులు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** యువత ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, నూతన ఆవిష్కరణలతో ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే సహకారంతో కోరుట్ల విద్యార్థులు హైదరాబాదులోని టీ హబ్, టీ వర్క్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో వివిధ బస్సుల్లో రెండు పట్టణాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులను హైదరాబాద్ కు తీసుకెళ్లారు. హైదరాబాద్ లోని టీహబ్, టీవర్క్స్ సందర్శించిన విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రపంచ స్థాయి టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడటం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. టీహబ్, టీవర్క్స్ లాంటి వేదికలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, భవిష్యత్తులో స్టార్టప్‌ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయన్నారు. కోరుట్ల నియోజక వర్గ విద్యార్థులు ఈ వేదికల ద్వారా కొత్త ఆవిష్కరణలకు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. యువత డిగ్రీ పూర్తి చేయడమే లక్ష్యంగా కాకుండా నైపుణ్యాలు పెంచుకొని అవకాశాలను సృష్టించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సందర్శనలో భాగంగా స్టార్టప్ ప్రాజెక్టులు, ఆధునిక టెక్నాలజీ విభాగాలు, ఇన్నోవేషన్ ల్యాబ్‌లు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ అనుభవం భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలపై అవ గాహన కలగడానికి దోహదపడనుండగా, విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# ఈ నెల 20 నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు మరియు సమయానికి అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా బుకింగ్ యాప్ను ప్రారంభించనున్నరని ఏవో నాగమణి తెలిపారు. కోరుట్ల మండలం పైడిమడుగు రైతువేదిక వీడియో కాన్ఫరెన్స్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందని, యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్బుక్కు లింక్ అయిన మొబైల్ నెంబర్కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడు తుందన్నారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల షాప్ను ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్లో ఉందని, బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలని, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చన్నారు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుందని, ఈ యాప్ ద్వారా పట్టా పాస్బుక్ కలిగిన రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ పాస్బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్బుక్ లేని రైతులు సంబంధిత ఏఈవో, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుందని, దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీల సీఈవోలు, ఎరువుల డీలర్ లు పాల్గొన్నారు.

# ఆద్యాంతం రమణీయంగా సాగిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**అయ్యప్ప నామస్మరణముతో మార్మోగిన నాగులపేట నాగాలయం**





**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలం లోని నాగుల పేట గ్రామంలో గూడెం గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తం స్వామి వైదిక నిర్వహణలో అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ముందుగా నాగులమ్మ కు అభిషేకం చేసి అయ్యప్ప ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా అరటి ఆకులతో వేసిన మంటపానికి తీసుకు వచ్చి పుణ్యాహ వాచానం గణపతి, గౌరీ పూజ అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి ఫల, పంచామృత అభిషేకాలు అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, కిషన్ శర్మ, ఫణింద్ర, అరుణ్ శర్మలు నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం 18వ సారి దీక్ష పూర్తి చేసిన బాస శ్రీనివాస్ స్వామి దండం అందజేశారు. స్వామి కీర్తనలు, పెట తుల్లి ఆటలతో భక్తులను ఆకట్టు కొన్నాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి గంగజల, నాయకులు లక్ష్మి నారాయణ, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, రాజి రెడ్డి, నర్సా రెడ్డి, సాగర్, కమలాకర్ రెడ్డి, వివిధ గ్రామాలనుండి స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు టాస్క ఆసరా

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

వయోవృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ (టాస్క) ఆసరాగా ఉందని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం కోరుట్ల డివిజన్ టాస్క కార్యాలయంలో వయోధికుల రక్షణ,పోషణ చట్టం పై పబ్బా శివానందం ఆధ్వర్యంలో వివిధ సంఘాల ప్రతినిధులకు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల టాస్క అసోసియేషన్ ముద్రించిన గోడ క్యాలెండర్లను ,పిలుపు పుస్తకాలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధ తల్లిదండ్రులు తమ అసోసియేషన్ ద్వారా ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆర్డీవో తీర్పును విస్మరిస్తే 6 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంతరెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, రిటైర్డ్ ఉద్యోగుల కోరుట్ల అధ్యక్షుడు ఎస్.ప్రకాష్, వివిధ సంఘాల ప్రతినిధులు కొంతం రాజం, అయిలినేనీ వెంకటేశ్వర్ రావు, పీసరి అశోక్ కుమార్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

**మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :**



రాజీ పడదగిన కోర్టు కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి డిసెంబర్ 21న నిర్వహించనున్న "నేషనల్ లోక్ అదాలత్" సువర్ణవ కాశమని మేడిపల్లి ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కోర్టులలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ (రాజీ పడదగినవి) కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని ఎస్సై పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని, పరిష్కారమైన కేసులకు సంబంధించి చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడ రాజీ కుదిరిన కేసులపై మళ్ళీ అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని, సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఉభయ పక్షాలు పరస్పర అంగీకారంతో విడిపోవడం వల్ల గ్రామాల్లో, కుటుంబాల్లో శాంతి, సామరస్యం పెరుగుతాయన్నారు. "రాజీ మార్గమే రాజమార్గం" అనే నినాదంతో ముందుకు వచ్చి, చిన్న చిన్న వివాదాలను పెద్దవి చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్సై సూచించారు.

# తైకాండో పోటీలో సత్తా చాటిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జిల్లాకేంద్రంలో



నిర్వహించిన తైకాండో పోటిల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుందారపు జితేందర్ మాట్లాడుతూ పాఠశాల తరుపున పాల్గన్న 16 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ కీ అర్హత సాధించడం గర్వాంగా ఉందన్నారు. విద్యార్థుల కృషి పట్టుదల, శిక్షకుల మార్గదర్శకం తో ఈ విజయం సాధ్యమైందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పోరుమల్ల మాజీ సర్పంచ్ నాయకులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని పోరుమల్ల గ్రామానికి నూతంగా ఎన్నికైన వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ వీరభత్తిని ఆంజనేయులు, మాజీ పాక్స్ చైర్మన్ మిట్టపల్లి భూమారెడ్డి, శ్రీపతి మురళీ, వార్డు మెంబర్లు సావనపల్లి నరేష్, సల్లూరి శేఖర్, గుడమళ్ళ విజయ, గడ్డం తిరుపతి, లక్ష్మీనారాయణ, దాసరి మనోహర్, సతీష్ , సావనపల్లి సంజీవ్, శ్రీపతి రాజేందర్, బింగి గంగాధర్, కొత్తూరు ప్రశాంత్, నల్లూరి శ్రీకాంత్, నవీన్, మెహబూబ్, ధర్మేష్, మోహిన్, ప్రేమ కుమార్, లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇటీవల నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ , పోరుమల్ల గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్మిక కోడ్‌లు కార్మిక హక్కులపై దాడి

విప్లవ కార్మిక సంఘాల ఆగ్రహం

సికాస కార్యదర్శి అశోక్ పేరిట లేఖ విడుదల

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు (లేబర్ కోడ్‌లు) భారత కార్మిక వర్గం దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులపై ప్రత్యక్ష దాడిగా మారాయని విప్లవ కార్మిక సంఘాలు విమర్శించాయి. ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. స్వాతంత్ర్యానికి ముందునుంచి కార్మిక వర్గం, కార్మిక సంఘాలు సాగించిన పోరాటాల ఫలితంగా ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్, ఎనిమిది గంటల పని విధానం, అదనపు పని గంటలకు అదనపు వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, మహిళా కార్మికుల రక్షణ, వారాంతపు సెలవులు వంటి అనేక హక్కులు చట్టబద్ధంగా సాధించుకున్నట్లు సంఘాలు గుర్తు చేశాయి. మొత్తం 44 కార్మిక చట్టాలు కార్మికుల కనీస జీవన భద్రతకు ఆధారంగా నిలిచాయని పేర్కొన్నాయి. అయితే ఈ చట్టాల అమలుకు ఇప్పటికీ కార్మికులు పోరాటాలు చేయాల్సి వస్తోందని, యాజమాన్యాలు ప్రభుత్వాల అండతో చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల హక్కులను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం, వాటిని నాలుగు కోడ్‌లుగా మార్చి నిర్వీర్యం చేయడం కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకేనని విమర్శించాయి. నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ఎండమావిలాంటిదని, వాస్తవంలో ఉద్యోగ భద్రత, వేతన రక్షణ, సంఘాల హక్కులు పూర్తిగా దెబ్బతింటాయని విప్లవ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ఇదే విధంగా రైతు వ్యతిరేక చట్టాల ద్వారా కార్పొరేట్ వ్యవసాయానికి దారితీసి రైతులను భూమిలేని కూలీలుగా మార్చే ప్రయత్నాలు సాగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. నూతన కార్మిక చట్టాల రద్దుకోసం దేశవ్యాప్తంగా కార్మికులు, కార్మిక సంఘాలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామిక వాదులు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో సింగరేణి కార్మికులు, విప్లవ కార్మిక సంఘాలు చురుకుగా పాల్గొనాలని సంఘాల కార్యదర్శి అశోక్ కోరారు.

## వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆర్థిక చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గంలోని 21, 22 డివిజన్ల పరిధిలో పలు బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడుతున్న విషయం, అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్‌రెడ్డి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న వ్యాల్ల హరీష్‌రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి స్వయంగా గ్రామానికి వచ్చి ఆర్థిక సాయం అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 14వ డివిజన్ (ఓల్డ్) ప్రజల తరపున వ్యాల్ల హరీష్‌రెడ్డికి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి, బోట్ల పోషం, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 26న గోపా స్వర్ణోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలను డిసెంబర్ 26, శుక్రవారం న ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు మంద రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి కొక్కిస దేవేందర్ గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మ్యాడం అంజయ్య హాల్, మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహం ప్రాంగణంలో జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ సమాజంలో సంఘీభావం, సౌభ్రాతృత్వం పెంపొందించడమే గోపా ప్రధాన లక్ష్యమన్నారు. యువతకు సరైన విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా మార్గదర్శకత్వం వహించడం, అవసరమైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా సమాజాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో గోపా ముందుకు సాగుతోందని తెలిపారు. ఇవే లక్ష్యాలతో పనిచేస్తున్న ఇతర సోదర సంఘాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. గోపా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి గౌడ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభాతవార్త, గోదావరిఖని:



రామగుండం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని సమ్మక్క-సారలమ్మ గద్దెలు, స్మశాన వాటిక, అశోక్‌నగర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, గౌతమ్‌నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు, రామగుండం చౌరస్తా వద్ద చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరిఖని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇందుకు మున్సిపల్ శాఖ అధికారులు సింగరేణితో నిరంతర సమన్వయం చేసుకుంటూ పనులు ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. గోదావరిఖని నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధికి డీపీఆర్ రూపొందించాలని ఆదేశించారు. అశోక్‌నగర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని, మంజూరైన డిజైన్ ప్రకారం నెలరోజుల్లో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గౌతమ్‌నగర్‌లో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల వేగాన్ని పెంచాలని, రామగుండం చౌరస్తా వద్ద చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, గురువీర్, ఆర్ అండ్ బి ఈఈ రామన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడ సామాగ్రికై యువజన సంఘాల నుండి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

2025-26 ఆర్థిక సంవత్సరానికి మేరా యువభారత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు సంబంధించి క్రీడా సామాగ్రి కొరకు యువజన సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.. క్రీడా సామాగ్రి కొరకు దరఖాస్తు చేసుకునే యువజన సంఘాలు రిజిస్టర్డ్ అయి ఉండాలని, యువజన సంఘం లో సభ్యులు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. రీంనగర్ ఉమ్మడి జిల్లాకు 120 సంఘాలకు క్రీడా సామాగ్రి కరీంనగర్ జిల్లాకు 30, పెద్దపల్లి జిల్లాకు 30, జగిత్యాల జిల్లాకు 30, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 30 అందజేయబడునని ఆసక్తి కలిగిన యువజన సంఘాలు 2025 డిసెంబర్ 31 సాయంత్రం ఐదు గంటల లోపల కరీంనగర్ బస్టాండ్ ఎదురుగా మేరా యువభారత్ కరీంనగర్ జిల్లా కార్యాలయము లో అందజేయాలని డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్, మేరా యువభారత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎం. వెంకట్ రాంబాబు, ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో









2025 డిసెంబర్ 17 న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు అనంతరం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి తన అనుచరులు, కొందరు గ్రామస్తులతో కలిసి పోలింగ్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ బ్యాలెట్ బాక్సులను తరలించకుండా అడ్డుకొని, పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు పోలీసులు సుమారు రెండు గంటల పాటు నచ్చజెప్పడానికి ప్రయత్నించినప్పటికీ, ఆందోళనకారులు వినకుండా ప్రతిఘటించింది. ఆందోళనకారులు పోలింగ్ సిబ్బందిని పోలింగ్ సామాగ్రిని ధ్వంసం చేయడానికి ప్రయత్నింగా పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేయడంతో ఆందోళనకారులు పోలీసు అధికారులపై, పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో నలుగురు పోలీసు అధికారులకు గాయాలు, రెండు పోలీసు వాహనాలు ధ్వంసం అయ్యాయి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారగా, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి ఆందోళనకారులను చెదరగొట్టి. అనంతరం బ్యాలెట్ బాక్సులను, పోలింగ్ సిబ్బందిని పటిష్ట బందోబస్తు మధ్య సురక్షితంగా అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై రిటర్నింగ్ అధికారి, పోలీసు అధికారులు ఇచ్చిన ఫిర్యాదులతో, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు సంబంధించి, వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జగిత్యాల డీఎస్పీ డి రఘు చందర్ తెలిపారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను సన్మానించిన పిఆర్‌టియు నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలో మూడు విడుతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ ని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ గారిని ట్రైని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ గారిని మరియు డిఆర్డిఏ అడిషనల్ పిడి మదన్మోహన్ ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి సన్మానించారు



# ఫర్టిలైజర్ యాప్ పైన అవగాహన


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



యూరియా పంపిణీ మరింత సులభతరం చేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 20 నుంచి నూతనంగా తీసుకొస్తున్న ఫర్టిలైజర్ యాప్ గురించి గురువారం స్టేట్ లెవెల్ వీడియో కాన్ఫరెన్స్ ని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి నిర్వహించారు. ఈ నూతన యాప్ ద్వారా రైతులు తమ దగ్గరలో ఉన్న డీలర్ల వద్ద గల యూరియా స్టాక్ వివరాలని ఇంటి నుండే ఆన్లైన్ లో తెలుసుకోవచ్చని, షాప్ కి వెళ్లి లైన్ లో నిల్చోవాల్సిన పని ఉండదని తెలిపారు. రైతులు తమ మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి పంట వివరాలు నమోదు చేస్తే తను ఎంపిక చేసుకున్న డీలర్ వద్ద తమకు కావాల్సిన యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చు. దీనికి ఒక బుకింగ్ ఐడి లభిస్తుంది ఈ బుకింగ్ ఐడి తో డీలర్ వద్దకు వెళ్లి రైతులు తమ కావాల్సిన యూరియా పొందవచ్చు. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు డీలర్లు ఇందుకోసం తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులందరికీ కూడా ఈ ఫర్టిలైజర్ యాప్ గురించి అవగాహన కల్పించాల్సిందిగా. పలు సూచనలు చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మండలంలో గల డీలర్ అందరితో సమావేశం ఏర్పాటు చేసి యూరియా స్టాక్ వివరాలను రోజువారీగా యాప్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రవళిక, సాయి కృప, వినోద్, సాగర్, డీలర్ లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవస్ఫూర్తి అభినందనీయం

**టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య**



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సొంత నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఉపాధ్యాయుల సేవ స్ఫూర్తికి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య ప్రశంసించారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ సందర్శించిన సమయంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించి వారిని అభినందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సేవాస్ఫూర్తితో పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పోరాడేందుకు తమ సంఘం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు శివకృష్ణ, కోశాధికారి ఇమ్మానుయేల్, మండల నాయకులు శ్రీనివాస్, నరేష్ లు పాల్గొన్నారు.

## జగిత్యాల లో దేశం పోతున్నావానే భావ పాట చిత్రీకరణ..



**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** గల్ఫ్ లో మనవారు పడుతున్న బాధలు, జీవిత ఇతి వృతం పై జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ జానపద రచయిత, గాయకురాలు మెండే మోనిక అలియాస్ మామిడి మోనిక నిర్మాణ సారథ్యంలో ప్రధాన పాత్రదారి మెండే మల్లికార్జున్ నటిస్తున్న ఈ పాట గురువారం రోజున మోనిక రాసిన దేశం పోతున్నావనే భావ పాట యూట్యూబ్ కొరకు వీడియో చిత్రీకరణ జగిత్యాల లోని ఇసుక డంప్ యార్డులో చిత్రీకరించారు. గల్ఫ్ ఎడారి సహజత్వం కొరకు ఈ ఇసుక యార్డును ఎన్నుకున్నామని మోనిక తెలిపారు. వీడియో పాట త్వరలో విడుదల జేయడం జరుగుతుందని ప్రజలు అందరు పాటను చూసి ఆదరించాలని మోనిక కోరారు. మోనిక తో సేల్పీలు దిగేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఉప సర్పంచ్‌కు యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామ ఉప సర్పంచ్ గా ఇటీవల ఎన్నికయిన కసాడి తిరుపతి ని యాదవ పెద్ద సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌట్ పల్లి లావణ్య అంజయ్య,యాదవ సంఘం పెద్ద మనుషులు గుండెల అంజయ్య, లక్కం రాజు, బండ మల్లేష్, లక్కం మహిపాల్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఏకగ్రీవ వార్డు సభ్యురాలికి సన్మానం ఆత్మకూర్ గ్రామ 7వ వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుక్క గంగమని సాగర్ ను మున్నూరు కాపు సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తిరుపతి, రాకేష్,శ్రీధర్,సంజీవ్,రాజేందర్, పాల్గొన్నారు.

## ఆత్మనగర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం.

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్, ఉపసర్పంచ్ సంపంగి యమునామైసారెడ్డి లను ఆత్మనగర్ యువబృందం గురువారం ఘనంగా సన్మానించారు. యువత రాజకీయాల్లోకి రావడం ఊరికి శుభసూచకం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాలెపు నీల,నాయకులు బండ రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ భట్టు రమేష్, యువకులు డాక్టర్ ప్రశాంత్ గౌడ్, రాజశేఖర్,ఎల్లయ్య, శేఖర్ , మహేష్, సురేష్ పాల్గొన్నారు.

## జగిత్యాల వాసికి స్వర్ణకంకణ బహూకరణ

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ ఆకాశ్ ఇంటర్నేషనల్ 25వ సంవత్సర రజతోత్సవ వేడుకలు డిసెంబర్ 20న జరుగనున్నాయి. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభాపాటవాలు చూపిన వారిని స్వర్ణకంకణ ధారణ సన్మానించి గౌరవించనున్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన అడ్లగట్ట గంగాధర్ ఏ ఏ ఏ అబాకస్ 2.0 సిస్టమ్‌ను 10 చేతివేళ్ల ద్వారా 34 అంకెల జమాతీంసి వేతలు, 100 ఎక్కాలు సులభంగా చదివే బ్రెయిన్ ట్రెనింగ్‌గా అభివృద్ధి విభాగం లో వారిని సన్మానించనున్నారు. 20 డిసెంబర్ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఈ సత్కారం జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాలకు చెందిన మంచాల కృష్ణ (రోటరీయన్), పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు, జగిత్యాల జిల్లా పోపా అధ్యక్షులు కొక్కుల రాజేశ్, జగిత్యాల అర్బన్ ఎంఈఓ చంద్రకళ తదితరులు గంగాధర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుట కోసం ఈ నెల 20 న జగిత్యాల కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి ఎంప్లాయిమెంట్ అధికారిని కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని సత్తమ్మ తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతి, యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకానున్నారు.




## నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నూతనంగా గెలుపొందిన సర్పంచులను ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి లు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచులుగా ఎన్నికైన నాయకులను గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల నూతన సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## పులి సంచారం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మకూర్,పాటిమీది తండా, ఆత్మనగర్,అందు బొందుల తండా, రంగారావుపేట అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరించే అవకాశం ఉందని, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు గురువారం గ్రామాల్లో మైకుల ద్వారా చాటింపు చేయించారు.కామారెడ్డినిజామాబాద్ ద్వారా ఆత్మకూర్ శివారు కొనాపూర్ వరకు పులి సంచరించే అవకాశం ఉందని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ పేర్కొన్నారు.దీంతో ఆయా గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లే రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని మేడిపల్లి గ్రామంలో మెటుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ. .250 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా.. 47 మందికి కంటి ఆపరేషన్లకు సెలెక్ట్ అయినారని, వారిని ఆపరేషన్ నిమిత్తము రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సు ద్వారా తరలించడం జరిగిందని తెలిపారు. అలాగే కంటి శిబిరాలు, పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, క్యాన్సర్ శిబిరాలు, గుండె చికిత్స శిబిరాలు మెట్పల్లి పట్టణం, మెట్పల్లి మండలం, ఇబ్రహీంపట్నం మండలం, మల్లాపూర్ మండలాలలో కార్యక్రమాలు చేయడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో కంటి శిబిరం స్పాన్సర్ బొమ్మల శంకర్ భారతి, మేడిపల్లి గ్రామ సర్పంచ్ కదారి రాజేష్ ,ఉప సర్పంచ్ గణేష్,వార్డు సభ్యులు పింజరి హరీష్, పీసు రాజేందర్, డాక్టర్ ప్రభాకర్, జెడ్ సి పోలీస్ శ్రీనివాస్,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం శంకర్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, పోహార్ తుకారాం, మర్రి భాస్కర్, రఘుపతిరావు, ఆల్ రౌండర్ గంగాధర్, ముక్క మృత్యుంజయ్ ,బాస నరసింగ రావు, తులా రాజేందర్ రావు, దొంతుల పవన్ , కాంపౌండర్ గట్ల మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ పై రైతులకు వివరించాలి

### ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై వివరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ తో ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్



వినియోగంతో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. షాపుల యజమానులు యాప్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకరిని నియమించాలని, వారు రైతులకు యాప్ లో బుకింగ్ పై సహాయం చేయాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.!!ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల వివరాలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఏవో, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకృష్ణ మందిరంలో ధనుర్మాస ఉత్సవాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: సిరిసిల్ల పట్టణంలో పెద్ద పోస్ట్ ఆఫీస్ దగ్గర గల శ్రీకృష్ణ మందిరంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఆలయ గౌరవ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య తెలిపారు. ప్రవచనకర్త శ్రీమాన్ ఆచి మోహన్ మూర్తి భక్తులను ఉద్దేశించి తిరుప్పావై ప్రవచనాలను మధురభాషణం చేస్తున్నారని తెలిపారు. ఉదయం వేళలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ గోదాకృష్ణల అర్చనలు, పూజలు చేస్తున్నారని ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అయన కోరారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు చేపూరి బుచ్చయ్య, గౌరిశెట్టి ఆనందం, గౌరిశెట్టి భాస్కర్, గడ్డం విట్టల్, పబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలకు బహిరంగ సవాల్

..మీడియా సమావేశంలో తీవ్ర వ్యాఖ్యలు..-

లీగల్ గా ముందుకు వెళ్త.అంకారపు రవీందర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు గ్రామ రాజకీయాలను వేడెక్కించాయి. గ్రామంలో జరుగుతున్న కొన్ని ఘటనలు, వాటిపై స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో గ్రామ శాంతి భద్రతలకు భంగం కలగకూడదనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలకు పరిష్కారం కావాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలో ఎన్నికల ప్రచారం సమయంలో తంగళ్లపల్లి గ్రామానికి చెందిన కొన్ని లోకల్ వాట్సాప్ గ్రూపులలో ఒక వ్యక్తి తనపై అబద్ధపు, నిరాధార ఆరోపణలు చేస్తూ గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడని అంకారపు రవీందర్ ఆరోపించారు. అంతేకాకుండా"త్వరలో ఆధారాలతో ప్రజల ముందుకు వస్తాను" అంటూ ఆ వ్యక్తి బహిరంగంగా సవాలు విసిరిన విషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.ఆ సవాలను స్వీకరిస్తూ ప్రజల ముందే నిజం–అబద్ధం తేల్చాలని నిర్ణయించిన అంకారపు రవీందర్,18/12/2025 ఉదయం 11 గంటలకు తంగళ్లపల్లి గ్రామ నడిబొడ్డు మార్కెట్ ఏరియాలోగ్రామ ప్రజల సమక్షంలో, సోషల్ మీడియా సాక్షి గా బహిరంగ చర్చకు రావాలని స్పష్టంగా ఆహ్వానించారు. అయితే ఇప్పటివరకు ఆ వ్యక్తి ఆ సవాలను స్వీకరించకపోవడం, ఎలాంటి ఆధారాలు కూడా ప్రజల ముందుకు తీసుకురాకపోవడం గమనార్హమని తెలిపారు.అసత్య ప్రచారాల వల్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గ్రామ శాంతిభద్రతలు కాపాడాలని, తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ నేపథ్యంలో ఈ రోజు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో అంకారపు రవీందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గ్రామానికి మంచి చేసినా ఎవరినీ ముంచలేదని, ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నైతిక విజయం తనదేనని ఆయన స్పష్టం చేశారు.ఊరి అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేసినా ఆస్తులు సంపాదించుకోలేదని, అవసరమైతే తన స్వంత ఆస్తులు అమ్ముకొని మరీ గ్రామ అభివృద్ధికి ఖర్చు చేశానేగానీ, ఎవరి దగ్గర చేతులు చాచి పైసలు అడగలేదని తెలిపారు.గుడి, బడి, రోడ్లు, తాగునీరు సహా గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం కృషి చేసినా, ఊరికి పైసా పెట్టని కొందరు వ్యక్తులు పనిగట్టుకొని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ఉరికి ఉపయోగపడని కొందరు చెత్తగాళ్ల అవాకులు–చెవాకులు పేలుస్తూ తన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,"ప్రజలారా గమనించండి.. గ్రామానికి నేను చేసిన సేవల గురించి మీ అందరికీ తెలుసు. నా పనులే నా సాక్ష ్యం" అని అన్నారు.ఇకపై తనపై మళ్లీ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.తనపై చేసిన ఆరోపణలకు నిజ నిర్ధారణ జరగాలని, లేదంటే చట్టపరంగా ముందుకు వెళ్లి పరువునష్టం దావా వేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రెస్ మీట్‌లో తేల్చిచెప్పారు.గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుతూ, ప్రజాస్వామ్య విలువలకు లోబడి, అబద్ధపు ప్రచారాలకు తావు లేకుండా నిజం ప్రజల ముందుకు రావాలన్నదే తన లక్ష ్యమని అంకారపు రవీందర్ స్పష్టం చేశారు.

## ధర్నా ఎందుకు చేస్తున్నారో వారికే తెలియదు

రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయాల ముందు ధర్నా ఎందుకు చేస్తున్నారో వాళ్ళకే తెలియదు అని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు . నేషనల్ హెరాల్డ్ కేసు వేసిన వ్యక్తి సుబ్రహ్మణ్యస్వామి కి బిజెపి పార్టీకి సంబంధం లేదు అన్నారు . సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ సంస్థల ద్వారా విచారణ చేయమని ఆర్డర్ ఇచ్చిందన్నారు. ప్రభుత్వ సంస్థలైన ఈడి దానికి సంబంధించిన సంస్థలు విచారణలో ఉన్న వ్యక్తికి విచారణకు రావాలని నోటీస్ జారీ చేశాయన్నారు. ఎఫ్ఐఆర్ చేసిన తర్వాత నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు ఎందుకు ధర్నా చేస్తున్నారో వారికే తెలియదని అన్నారు.బిజెపి నాయకులను పార్టీ కార్యాలయంలో బంధించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు, అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యకు పేదరికం అడ్డు కాకూడదు

హసన్ పర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

.హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మేకల హర్షిని వైద్య వృత్తి విద్యలో రాణిస్తూ పీజీ రేడియాలోజీ విభాగంలో సీటు సంపాదించడం చాలా సంతోషంగా ఉందని, ప్రతిభ ఉన్న పేద పిల్లలకు పేదరికం అడ్డుకాకూడదని వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నాడు. హర్షిని పీజీలో సీటు సాధించిన సందర్భంగా వర్షిని కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా వినయ భాస్కర్ ను పార్టీ కార్యాలయంలో గురువారం కలిసి పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షిని శాలువాతో ఘనంగా సన్మానించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపాడు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నాడు. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది.మేకల రమేష్ కు త్రిచక్ర వాహన పొదుపు పరస్పర సహకార సంఘం అండగా ఉందని భరోసా ఇచ్చాడు. ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతుందని ప్రశంసించారు. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి, వ్యక్తిగత అవసరాలకు, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్షీ ్మ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్, మడికొండ బాబు, జిలకర స్వామి, చీకటి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, మిట్టపెల్లి రమేష్, జేకే, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో సర్పంచుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:**

ప్రభుత్వం అర్హులకు అందించే సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకు చేరవేయడంలో సర్పంచుల పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకంగా ఉంటుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండలంలోని వెదురుగట్ట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన పెంచాల శ్రీనివాస్ , ఉపసర్పంచ్ మారం సమత శ్రీనివాస్ ,వార్డు సభ్యులు అందరూ కలిసి ఎంఎల్ఏ ను మర్యాద పూర్వకంగా కలువగా వారికి శాలువా కప్పి సత్కరించిన చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా శ్రీ మేడిపల్లి సత్యం అనంతరం సర్పంచ్,ఉప సర్పంచ్ లు ఎంఎల్ఏ గజమలతో సత్కరించారు ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మునిగల సుధాకర్ గౌడ్,నేరుమట్ల మల్లేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక సంజీవ్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగూరులో ఘనంగా సర్పంచ్ విజయ యాత్ర

### జననిరాజనంతో సాగిన విజయ యాత్ర

**బీర్పూర్ ప్రభాతవార్త.**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత విజయం సాధించిన అభ్యర్థి రాజగోపాల్ రావు విజయ యాత్ర ఘనంగా నిర్వహించారు. హోరహోరి పోరులో అద్భుతమైన అత్యధిక మెజార్టీతో చరిత్రలో కనివిని ఎరుగని విధంగా 12 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ ఏకచత్రాధిపత్యం సాధించిన సర్పంచ్గా తుంగూరు గ్రామ చరిత్రలో నిలిచిపోయారు. గ్రామానికి సేవ చేయాలని దృఢ సంకల్పంతో అద్భుత విజయం సాధ్యమైందని అతని అనుచరులు తెలిపారు. సర్పంచ్ గా విజయం సాధించిన రాజగోపాల్ రావు వార్డ్ మెంబర్లుగా విజయం సాధించిన వార్డు మెంబర్లతో కలిసి గ్రామంలో విజయ యాత్ర వాడవాడలా కొనసాగించారు. విజయ యాత్రలో ప్రతి ఇంట సర్పంచ్ అభ్యర్థి రాజగోపాల్ రావుకు జన నీరాజనాలతో అభినందనలు తెలిపారు. గ్రామంలో ఎవరి నోట విన్న గ్రామ అభివృద్ధి జరగబోతుందని తుంగూరు గ్రామం మార్పుతో ముందుకు వెళుతుందని ఈ విజయంతో గ్రామంలో నెలకొన్న సమస్యలని పూర్తిగా తొలిగిపోయి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు రాజగోపాల్ రావు అని ఆనందంతో తెలుపుతున్నారు. 30 సంవత్సరాల క్రితం చూసిన పాలన మళ్లీ 30 సంవత్సరాల తర్వాత చూడబోతున్న పాలన అద్భుతంగా ఉండబోతుందని గ్రామం నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ సర్పంచ్ ప్యానల్ తో అభివృద్ధి పథంలో దూసుకెల్లడం ఖాయమని జనం యువత మద్దతుతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులని చేయడానికి కంకణం గట్టుకొని ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఏది ఏమైనా తుంగూరు చరిత్రలో అతిపెద్ద విజయం కనివిని ఎరగని చరిత్ర తుంగూరు గ్రామం ఉన్నంతవరకు చరిత్రలో తెలిసిపోతుంది విజయమని గ్రామ ప్రజలు నాయకులు యువకులు తెలుపుతున్నారు.

# జగిత్యాల నీటి పారుదల శాఖ ఫోరమ్ సభ్యత్వ నమోదు కార్యక్రమము

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి ఆదేశాల మేరకు టిఎన్జీఓ అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ ఎన్జీఓ ల ఫోరమ్ అడ్ హాక్ కమిటి రాష్ట్ర కన్వీనర్ సంగెం లక్ష్మణ్ రావు అతిథులుగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహించారు. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ ఉద్యోగులు పాల్గొని టింగో సంఘ సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మరియు కన్వీనర్ సంగెం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృషి తో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో



జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, కేంద్ర సంఘం కార్యదర్శి రాగి శ్రీనివాస్, టిఎన్జీఓ జిల్లా నాయకులు సల్వాజీ శ్రీనివాస్, సాహెద్ బాబు, మధుకర్, వెంకట పవన్, సునీత్ కుమార్, తాటికొండ రమేష్, అజ్గర్, మల్లయ్య, జనార్దన్, నగేష్, సత్యనారాయణ, హఫీజ్, ప్రభాకర్, మహమూద్ అలీ, విజయ్, ముబీన్, సుమీరా పర్వీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.


# ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు వివరించాలి

### ఆయిల్ పామ్‌పై అవగాహన కల్పించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై వివరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ తో ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ వినియోగంతో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. షాపుల యజమానులు యాప్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకరిని నియమించాలని, వారు రైతులకు యాప్ లో బుకింగ్ పై సహాయం చేయాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల వివరాలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఏవో, ఏఈవోలు పాల్గొ న్నారు.



# జగిత్యాల వార్త



## జిల్లా కేంద్రాలలో ఈ నెల 24న నిరాహార దీక్షలు

### -రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



జిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. గురువారం పెన్షనర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నరేందర్ రావు, కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి లు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వనందున చాలామంది మానసిక ఒత్తిడికి లోనై అసులుబాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన, స్పందించక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందు కోసం గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షకు రిటైర్డ్ బకాయిలు రాని ఉద్యోగులతో పాటు సర్వీస్ ఉద్యోగులు, పెన్షనర్స్ ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నిరాహార దీక్షకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయిల్నేని నరేందర్ రావు,ఎన్నం రాంరెడ్డి, కోశాధికారి మామిడాల లక్ష్మి నారాయణ, కమిటీ సభ్యులు జి.దుబ్బయ్య, బి.రాజేశం, ఎ.చంద్రమోళి, ఎం.శంకరయ్య, యకె. సదానందచారి, టి.గంగరాజం, కొండపలుకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు 2011 జనవరి 1 తరువాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆసక్తి గల క్రీడాకారులు జాబితాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డు జిరాక్స్ తో రిపోర్ట్ చేయాలని సూచించారు

## కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసిన జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ అర్చన పాల్గొన్నారు



# ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

## -అవసరమైన వారికి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స

## -కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని సుమారు 12 వేల మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స అందించనున్నామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.గురువారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న దంత వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు.బధిర విద్యార్థులకు నిర్వహించిన దంత వైద్య పరీక్షలు, చికిత్స వివరాలను క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, మున్సిపల్ కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స చేయించాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మున్సిపల్ కార్మికులకు ఒక ప్రత్యేక క్యాంపు నిర్వహించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 12 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక క్యాంపుల ద్వారా దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 9 వేల మంది విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయని, 24 మందికి చికిత్స అవసరంగా భావించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందజేశామని తెలిపారు. స్క్రీనింగ్ పూర్తయ్యాక ఎంత మంది పిల్లలకు చికిత్స అవసరమో గుర్తించి వైద్యం చేయిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య చికిత్సకు కావలసిన అన్ని సౌకర్యాలు, వైద్య బృందం ఉందని అన్నారు. చికిత్సకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, డెంటల్ ప్రత్యేక నిపుణులు రవి ప్రవీణ్, రణధీర్, సాహిత్య, ప్రిన్సిపల్ కమల పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు 22లోగా సమర్పించాలి

## గోదావరిఖని, గోలివాడ ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం



గోదావరిఖని, ప్రభాత వార్త:

సమక్క-సారలమ్మ జాతర నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జాతర నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతరను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని సూచించారు. గోలివాడ సమక్క-సారలమ్మ జాతరకు సంబంధించి పంచాయతీ రోడ్ల మరమ్మత్తులు, క్యూలైన్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు.గోదావరిఖని, గోలివాడ జాతర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జాతర ప్రాంతంలో స్టాండ్‌బై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందికి నాణ్యమైన భోజనం, త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, కరీంనగర్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరికాదు

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పును విరమించు కోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో దశాబ్ద కాలంగా బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలతో ఈడీ దాడులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని వేధిస్తోందని,ఢిల్లీ హై కోర్టు తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంప పెట్టు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్య అధ్యక్షతకాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుకేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత రాజకీయాలతో వేధించిన బీజేపీకి వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండిజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు , మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. డీ సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ..భారతీయుల స్వేచ్ఛ సమానత్వం కోసం జవహర్లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రిక స్థాపించారు.అవినీతి ఆరోపణలతో, పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను వేధిస్తోంది..బీజేపీ కుల,మత రాజకీయాలు చేస్తూ..ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్తమోహన్ గాజుల రాజేందర్ రమేష్ రావు మన్సూర్ క మోటాల శ్రీనివాస్ మహిపాల్ స్వామి రెడ్డి రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# రాష్ట్ర స్థాయి పోటీలకు

## పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొత్తపెల్లి రిషిత్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు.డిసెంబర్ 18 న కరీంనగర్ పట్టణంలోని రీజన్ స్పోర్ట్స్ స్కూల్ ఇండోర్ లో జరిగిన జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలుర జూడో చాంపియన్షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొత్తపెల్లి రిషిత్ 50కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 22 వరకు హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి జూడో బాలుర చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన నున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు,వి.యు. ఎం. ప్రసాద్,హనుమంతరావు. ప్రధానోపా ధ్యాయుడు గోపిక్రిష్ణ,సమన్వయకర్త రబీంద్రపాత్రోలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని అభినందించారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి డాక్టర్ వి.వాణిశ్రీ కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ వి.వాణిశ్రీ యథావిధిగా ప్రోగ్రాం అధికారి (ఎంహెచ్ఎన్)గా పెద్దపల్లిలోనే కొనసాగనున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆర్‌బీఎస్‌కే సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ ప్రోగ్రాం అధికారులు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ కథ విన్నారా.. కన్నారా... ఇదిగో దేవుడు ఇచ్చిన రాజకీయ తీర్పు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
సృష్టిలోని మూడు కోట్ల జీవులలో రేపటి కోసం రూపాన్ని ఊహాల్లో సృష్టించుకునే మనిషి మొదటి వాడు. సృష్టిలోని అనేక సమస్యలకు కాలమే గురువై పరిష్కరిస్తుందంటారు పెద్దలు. ఆ గురువే పంచభూతాలు. పంచభూతాలలో నిక్షిప్తమై ఉన్న ఆ పరమేశ్వరునికే రాజకీయ పరీక్ష పెట్టిన గ్రామం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామంలో దేవుడిచ్చిన పంచాయితీ తీర్పు గ్రామ ప్రజలను ఆనందోత్సాహాలలో ముంచెత్తుతుంది. వివరాల్లోకి వెళ్లే.. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించగా, వెంకట్రావ్‌పల్లి గ్రామంలో మూడోవ దశ 17వ తేది బుధవారం జరిగింది. అంతకుముందే గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక సమావేశమై చిన్న గ్రామపంచాయితీ అయిన వెంకట్రావ్‌పల్లిలో ప్రజల విరాళాలతో శ్రీ భవాని సమేత రామలింగేశ్వర స్వామి (శివాలయం) సర్వంగా సుందరంగా నిర్మించారు. ఆలయానికి దీప, దూప, నైవేద్యాల కోసం ఒక ప్రత్యేక నిధి ఏర్పాటు చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక సమావేశమై గ్రామంలో జరుగనున్న పంచాయితీ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకుంటే ప్రభుత్వం నుండి గ్రామానికి పారితోషకం వస్తుందని భావించిన గ్రామస్తులకు ఇదే గ్రామానికి చెందిన పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఆయన సతీమణి పత్తి వనజను గ్రామానికి ఏకగ్రీవం చేస్తే.. గ్రామస్తులు ఆశించిన విధంగా తాము దేవునికి ఏ మేరకు నిధి ఏర్పాటు చేయాలో.. దాన్ని తాము బరిస్తామని ఆ దంపతులు ఇద్దరు గ్రామస్తుల సమక్షంలో ముందుకు రాగా, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు 25లక్షల రూపాయలు ఎవరైతే దేవుని దీప, దూప, నైవేద్యాల కోసం శాశ్వత నిధి ఏర్పాటు చేస్తారో..? వారినే ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మాణం చేయడంతో కథ సుకాంతం అయింది. ఆ వెనువెంటనే సర్పంచ్‌గా పోటీ చేసే పత్తి వనజ ఆలయానికి 25లక్షల 25వేల రూపాయల విరాళం అందించింది. నాలుగు రోజుల వ్యవధిలోనే గ్రామంలో ఇతర రాజకీయ పార్టీలు రాజకీయ రంగులు పులుముకుని లోలోపల చాపకింద నీరులాగా, వ్యతిరేక పవనాలు



వ్యాపించాయి. ఈ నెల 5న గ్రామ సర్పంచ్‌గా పత్తి వనజ ఒక్కరే నామినేషన్ వేసి గ్రామం నుండి ఏకగ్రీవంగా ఎన్నిక కావల్సి ఉండే. ఇంతలో రాజకీయంగా ఎత్తులు, పైఎత్తులు వేసుకున్న పార్టీల నేతలు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఈ గ్రామానికి చెందిన కన్నెబోయిన విజేందర్ 25లక్షల 50వేల రూపాయలు ఆలయానికి చెందిన బ్యాంకు ఖాతాలో జమచేయగా ఒక్కసారి కథ అడ్డం తిరిగింది. దీనితో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటి ఏర్పడగా దేశంలో జాతీయ పార్టీగా ఉన్న మేము ఎందులో తక్కువ.. ఆర్థికంగా లేనివాళ్లమే కానీ, ఆత్మభిమానం లేనివాళ్లము కాదు కదా..? అని భావించిన బిజెపి అభ్యర్థి మర్రి రవీందర్, మరో స్వతంత్ర్య అభ్యర్థి ముద్దమల్ల లక్ష్మిలు నామినేషన్లు వేయడంతో ఒక్కసారిగా వెంకట్రావ్ పల్లి గ్రామంలో నలుగురు అభ్యర్థులు సాక్షాత్తు ఆ పరమేశ్వరునికి రాజకీయ పరీక్ష పెట్టారు. ఆ తదుపరి ఒకరిని మించి ఒకరు గ్రామంలో విస్తృతమైన రాజకీయ ప్రచారాలు ఆయా పార్టీల అధినేతలతో కలిసి హోరాహోరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనితో గ్రామంలో చతుర్ముక పోటి ఏర్పాడింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఏర్పాడిన పోటీని గ్రామస్తులు ఒక దశలో జీర్ణించుకోలేకపోయారు. గ్రామస్తులు అనుకున్నది ఒకటి. జరుగుతున్న ఎన్నికల తతంగం ఒకటి కావడంతో పోటీలో ఉన్న

**ఉన్న ప్రధార పార్టీల అభ్యర్థులు నువ్వా..? నేనా...!**

అనే స్థాయిలో ప్రచారాలు నిర్వహించు కున్నారు. దీనితో గ్రామంలో కొంత మేరకు రాజకీయ ఉధృత పరిస్థితులు నెలకొనడంతో, ఎన్నికల అధికారులు, పోలీసులు గ్రామంలో ప్రత్యేక భద్రతలు ఏర్పాటు చేసారు. రోజులు గడిచిపోగా, 17వ తేది బుధవారం గ్రామంలో జరిగిన పంచాయితీ ఎన్నికలో గ్రామంలో 1082 ఓట్లకు గాను, 960 ఓట్లు పోలైయ్యాయి.





మద్యాహ్నం 2గంటలకు ఓట్ల లెక్కింపు ఉత్కంఠ బరిత వాతవారణంలో ప్రారంభమైన కొద్దిసేపటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పత్తి వినజకు 608 ఓట్లు రాగా, ఆమె సమీప బిఆర్ఎస్ అభ్యర్థి కన్నెబోయిన విజేందర్‌కు 350 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి రవికి 12ఓట్లు రావడంతో గ్రామస్తులు ఒక్కసారిగా రాజకీయంగా రంగులు పులుముకున్న ఇది మా ఊరి రామలింగేశ్వరుడు (శివుడు) దేవుడు ఇచ్చిన తీర్పు అంటూ గ్రామ ప్రజలు హర్షధ్వనాలతో విజయోత్సవ ర్యాలీలు జరుపుకున్నారు. ఏదిఎమైన్నపటికి మా గ్రామ పంచాయితీ సర్పంచ్‌గిరి ఏకగ్రీవంగా ఎన్నికైతే 20లక్షల పారితోషకం వచ్చి ఉండేది. భగవంతుడు మరో రూపకంగా ఆయనకు ఆయనే 25లక్షల 50వేల రూపాయలను ముందుగానే తనకు ఖాతాలో జమచేసుకుని రాజకీయ దైవలీల చూపించాడని వెంకట్రావ్‌పల్లి గ్రామస్తులు హర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఎన్నిక ఏకగ్రీవం అయితే ఇద్దరు అభ్యర్థులకు చేరో 20లక్షల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలిఉండేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాంటి గ్రామ రాజకీయ కథ విన్నారా.. కన్నారా.. ఇది దేవుడిచ్చిన రాజకీయ తీర్పు కాదంటూరా..?

## బిజెపి పెద్దల విభేదాలకు కార్యకర్తలు బలి కావాలా ....?

**-- గంగాడి కృష్ణారెడ్డి, రావుల కుమార్ లపై తిరుపతి రెడ్డి ఫైర్**

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీలోని అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య ఉన్న ఆధిపత్య పోరు ఒక సామాన్య కార్యకర్త కుటుంబ ఓటమికి కారణమయ్యాయని తుమ్మనపల్లి గ్రామ బిజెపి నాయకుడు బేతి తిరుపతి రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తుమ్మనపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి మద్దతుతో పోటీ చేసిన తన సతీమణి సులోచన ఓటమికి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రావుల కుమార్ లే కారణమని ఆయన ధ్వజమెత్తారు. గురువారం సోషల్ మీడియా వేదికగా తన ఆవేదనను పంచుకున్న తిరుపతి రెడ్డి.. పార్టీ నాయకత్వం తనను ఏ విధంగా మోసం చేసిందో వివరించారు. తుమ్మనపల్లి సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో తన భార్యను అభ్యర్థిగా నిలబెట్టానని, అయితే ప్రచారానికి ఎంపి ఈటల రాజేందర్‌ను తీసుకురావద్దని జిల్లా, మండల అధ్యక్షులు తనను హెచ్చరించారని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈటలను తీసుకురాకపోతేనే పార్టీ తరఫున ఆర్థిక సహాయం చేస్తామని వారు షరతు పెట్టారని ఆరోపించారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ వర్గాల మధ్య ఉన్న విభేదాల వల్ల తనకు ఎటు నుంచి సహాయం అందలేదని ఆయన వాపోయారు. అటు జిల్లా నాయకత్వం ఆర్థికంగా ఆదుకోక, ఇటు ఈటల నుంచి అందాల్సిన సహకారం అందక... గెలిచే అవకాశం ఉన్న సీటును స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో జిల్లా, మండల స్థాయి నేతలు భారీగా సంపాదించుకున్నారని, కానీ కష్టపడే కార్యకర్తలకు మాత్రం మొండిచేయి చూపుతున్నారని విమర్శించారు. నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేసినా పర్వాలేదు కానీ నాలాంటి మోసం మరో కార్యకర్తకు జరగకూడదనే ఉద్దేశంతోనే నిజాలు బయటపెడుతున్నాను అని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది.

## నేషనల్ హెరాల్డ్ కేసు...

**-- కాంగ్రెస్ శ్రేణుల నిరసన... ఝాన్సీ రాణి అరెస్టు**

**కమలాపూర్, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమంగా పెట్టిన నేషనల్ హెరాల్డ్ కేసును ఢిల్లీ కోర్టు కొట్టి వేసింది. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం ఈడి తో పెట్టించిన తప్పుడు కేసులను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని, మోడీ ప్రభుత్వం కుట్రలను ఎండగట్టారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఝాన్సీ రాణి మాట్లాడుతూ... సిబిఐ, ఈడి, ఐటి లను జేబు సంస్థలుగా వాడుకుంటూ అక్రమ కేసులు బనాయిస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ కోర్టు తీర్పుతో పథనం ప్రారంభమైందని తెలుపారు.



# హుజూరాబాద్ వార్త



## బిజెపి మండల అధ్యక్ష పదవికి కుమార్ రాజీనామా

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు రాముల కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం జిల్లా అధ్యక్షునికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హుజురాబాద్ మండలంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందని, పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను తూచా తప్పకుండా చేయడం జరిగిందని అన్నారు. నా వ్యక్తిగత కారణాల వల్ల ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన బాధ్యతలు నిర్వహించలేకపోయానని, అందువల్ల మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులకు, పార్టీ పెద్దలకు పంపినట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

**-- డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్**



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. జూపాక పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ గీత కు ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కాగా, ఆమెతో పాటు ఏరియా ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనల ద్వారా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రి అందించే సేవల పై మరింత నమ్మకం పెరుగు తుందన్నారు. ప్రభుత్వ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించు కోవడం ద్వారా ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించ వచ్చున్నారు. తద్వారా పేదవారికి వైద్య సేవలు మరింత ఎక్కువగా అందించ వచ్చున్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వంగ రమేష్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వంగ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మర్రిపల్లిగూడెం సర్పంచ్ తో పాటు 12 వార్డులకు గాను 10 వార్డులు బిఆర్ఎస్ గెలుచుకుంది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం రెండుసార్లు వార్డు మెంబర్ గా గెలిచిన వంగ రమేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గెలుపొందిన పాలకవర్గానికి శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు

## పోలీస్ అధికారుల సేవలను అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



క్రమశిక్షణ, అప్రమత్తతతో సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలిగామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిగా శాంతియుత వాతావరణంలో ముగిశాయని ఆయన ఒక ప్రకటనలో వెల్లడిరచారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం, ప్రోత్సాహం అందించిన డీసీపీ భూక్యా రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌ల సారథ్యంలో, అదనపు డీసీపీ (అడ్మిన్) కే.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో, దూరదృష్టి, సమర్థవంతమైన నాయకత్వం, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగిందని ఆయన చెప్పారు. ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించగలిగామని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, చెక్‌పోస్టులు, పికెట్స్, పెట్రోలింగ్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, రౌడీ షీటర్లు మరియు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభావవంతంగా నిలిచాయని తెలిపారు. డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు, చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారని అన్నారు. నామినేషన్ నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు. చలినీ లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బందికి కమిషనర్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు అండగా, రక్షణగా నిలుస్తున్నాయనే నమ్మకం ప్రజలలో మరింత బలపడుతోందని పేర్కొన్నారు. ఇదే సేవాభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో రాబోయే ఎన్నికలలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను, నేరాల నియంత్రణలోను, ప్రజల భద్రతలోను అందరూ సమన్వయంతో సేవలందించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన జిఎం (ఓపెన్‌కాస్ట్)

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో జిఎం (ఓపెన్ కాస్ట్) పి.ఎలీషా గురువారం సందర్శించారు. ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన ఆయనకు జిఎం బి.వెంకటయ్య, వివిధ విభాగాధిపతులు సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సన్మానించి, మొక్క అందజేశారు. అనంతరం ఆయన ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను సందర్శించి, ప్రాజెక్ట్‌కు సంబంధించిన మిషనరీని పరిశీలించారు. 4వ సీమ్ కోల్‌ను పరిశీలించి బొగ్గు ఎక్కువగా రావాలని సూచించారు. జి 7 బొగ్గుకు డిమాండ్ ఉందని తెలియజేస్తూ తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాముడు, అధికార ప్రతినిధి అరవింద రావు, ఎస్టేట్ అధికారిని సునీత, ఐటి మేనేజర్ అశ్విని, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, పర్చేస్ అధికారి రామచంద్ర, ఐఈ డిజిఎం చంద్రశేఖర్, సివిల్ డిజిఎం బాలరాజు, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ ఉన్నారు.



## ఆకట్టుకున్న వెల్ బెబీ షో

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 డిస్పెన్సరీలో గురువారం నిర్వహించిన వెల్‌బేబీ షో ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య, విశిష్ట అతిథిగా ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె పద్మ, డాక్టర్ సాహితి న్యాయ నిర్ణేతలుగా చిన్నారుల వయస్సు, ఎత్తు, బరువు, బుడిబుడి అడుగులు, ముద్దులొలికే మాటలు, అందమైన ముఖం పర్చస్సు, ఆకర్షణీయమైన వస్త్రధారణ, సమయానికి తగు టీకాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకొని బేబీ క్వీన్, బేబీ కింగ్, ప్రిన్స్, ప్రిన్సెస్‌గా ఎంపిక చేశారు. విజేతలకు సింగరేణి డే రోజున బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం మాలోత్ రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఎజిఎం పర్సనల్ డాక్టర్ మహిపాల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామలక్ష్మి ్మ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి, లావణ్య, సిస్టర్ మంజుల తదితరులున్నారు.

## వెంటనే ఇన్ మస్టర్ టైమింగ్స్ మార్చాలి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

శీతాకాలం పొగ మంచు దృష్ట్యా మొదటి షిఫ్ట్ ఇన్ మస్టర్ టైమింగ్స్‌ను వెంటనే మార్చాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రాంతంలో శీతాకాలం తీవ్రత ఎక్కువగా ఉండి ఉదయం 8 గంటల వరకు పొగ మంచుతో ఈ ప్రాంతమంతా దట్టంగా అలుముకొని ఉంటుందని, దీనివల్ల ఉదయం షిఫ్ట్‌లో హాజరయ్యే కార్మికులకు రోడ్లపై ప్రయాణం చేయడం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండి పొగ మంచు వల్ల రహదారి కనబడడం లేదని, దీని వల్ల యాక్సిడెంట్లు జరిగి కార్మికులు ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి షిఫ్ట్ టైమింగ్‌ను ఎనిమిది గంటలకు మార్చాలని కోరారు.

## నూతన సర్పంచులకు ఘన సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడుకపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పుల్లూరి ప్రశాంతి వేణుగోపాల్ రావుని, బాలరాజ్ పల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికైన కోరుకంటి హరి కృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు, డైరెక్టర్లు కందుకూరు అంజయ్య, లోక రాజిరెడ్డి, గంగిపెల్లి చుక్కయ్య, మల్లెత్తుల కొమురయ్య, కోరుకంటి మల్లయ్య, కొండ్ర సంతోష్, పొన్నం రమేష్, మంద రమేష్, శంకరయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకూ లాభాల వాటా

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో పనిచేసి ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలన్న నిర్ణయం సంస్థ చరిత్రలో కీలక మలుపుగా నిలిచింది. ఇప్పటివరకు విధుల్లో ఉన్న ఉద్యోగులకే లాభాల వాటా పరిమితమవడంతో, గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభాల సాధనకు తమ శ్రమ కూడా కారణమన్న భావనతో రిటైర్డ్ కార్మికులు న్యాయం కోరుతూ వస్తున్నారు. ఈ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకున్న యాజమాన్యం గురువారం 34 శాతం లాభాల వాటాను రిటైర్డ్ ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి అంగీకరించింది. ఈ మేరకు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇదే సమయంలో దీపావళి బోనస్‌ను ఈ నెల 23న వారి అకౌంట్లలో జమ చేస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడం రిటైర్డ్ కార్మికుల్లో మరింత ఉత్సాహం నింపింది.

## బాలసాని నిర్మలకు ఘన సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్ కాలనీ అల్లూర్‌కు చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల జనవరి 26న న్యూ ఢల్లీలో జరుగనున్న గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం వచ్చింది. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆమెను అభినందిస్తూ గురువారం ఘనంగా సన్మానించారు. పిఎం స్వనిధి పథకం ద్వారా రుణాలను పొంది సకాలంలో రుణాలను చెల్లించినందుకు ఆమెకు ఈ ఆహ్వానం వచ్చిందని, రుణాలను సక్రమంగా చెల్లించిన బాలసాని నిర్మలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, బిజెపి సీనియర్ నాయకులు మూకిరి రాజు, పోట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి, నర్మద, అరెల్లి స్వరూప, రజిత పాల్గొన్నారు.

## సింగరేణిపై నిరక్ష్యం తగదు

### పెద్దపల్లి ఎంపీ వంశీకి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ డిమాండ్

గోదావరి ఖని, ప్రభాత వార్త;



దేశానికే తలమానికంగా నిలిచిన సింగరేణి సంస్థను తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు నిరక్ష ్యం చేయడం బాధాకరమని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ విమర్శించారు. ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేస్తూ దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించడంలో బీజేపీ ఎంపీలు విఫలమవుతున్నారని ఆయన గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్‌లు సింగరేణికే దక్కేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణను కోరినట్లు దినేష్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ఏకైక పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని పక్కనపెట్టి, ఎంఎండిఆర్ చట్టం కింద టెండర్ ప్రక్రియ ద్వారా బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే కార్మికులు, ఉద్యోగులు మాత్రమే కాకుండా ఈ సంస్థపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దూరమవుతాయని, రాష్ట్రం సామాజిక ఆర్థికంగా కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

# విద్యార్థినీలు సన్మార్గాన్ని ఎంచుకోవాలి

బాల్య వివాహాలను అరికట్టాలి

ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కవిత

**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థినీలు నేటి ఆధునిక నవీన నాగరికత కాలంలో సన్మార్గాలను ఎంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ కవిత అన్నారు ఈ మేరకు చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాల కస్తూరిబా పాఠశాలల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు బాల్యవివాహాలను చేసుకోవడం వలన చాలా అనర్థాలు సంభవిస్తాయని తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన 18 సంవత్సరాల వయసు దాటిన తర్వాతనే అమ్మాయిలు వివాహాలను చేసుకోవాలని సూచించారు ప్రభుత్వం అన్ని రకాల విద్యా సదుపాయాలను కల్పిస్తుందని తల్లిదండ్రులు భారంగా భావించకుండా వారికి మైనారిటీ తీరేవరకు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు చరవాణి ఆన్లైన్ ద్వారా




కొందరు చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని వాటి వలన చాలా అనర్థాలు సంభవిస్తాయని పేర్కొన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు యుక్త వయసులో సంభవించే మార్పుల వల్ల ఆకర్షణకు లోనై కొందరు పిల్లలు చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని సూచించారు భవిష్యత్తుకు బాటలు నిర్ణయించుకోవాలంటే విద్యారంగంలో పరిపూర్ణంగా రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ కస్తూరిబా కోఆర్డినేటర్ భార్గవి అంగన్వాడి ఉపాధ్యాయిని లావణ్య పలువురు మహిళలు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

# మల్యాల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గా వినయ్ ఎన్నిక

గ్రెస్ ఖాతాలోకి చేరిన పదవిరమణ

వెనుక సూత్రధారుల చర్చలు సఫలం

**మల్యాల, ప్రభాతవార్త** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మల్యాల మేజర్ పంచా యతీలో వాయిదా పడ్డ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం నిర్వ హించారు, ఉప సర్పంచ్ పదవి కటకం వినయ్ కుమార్ కు దక్కింది, దీంతో సర్పంచ్ బిజెపి కైవసం చేసుకోగా, ప్రముఖ నాయకుల తెర వెనుక జరిపిన సుదీర్ఘ చర్చలు సఫలం కావడంతో ఉపసర్పంచ్ సీటు కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది, దీంతో గురువారం నిర్వహించిన



ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన 2 వ వార్డు లో గెలుపొందిన కటకం వినయ్ పేరును ప్రతిపాదించారు, కాగా, సింగిల్ నామినేషన్ మాత్రమే రావడం వల్ల వినయ్ కుమార్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు అధికారులు ప్రకటించారు, ఇదిలా ఉండగా, ఉప సర్పంచ్ అభ్యర్థి ఖరారుకు రెండు రోజులుగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లో తీవ్ర పోటీ నెలకొని ఎవరికి వారే రహస్య చర్చలు జరుపుకోగా, అధికార పార్టీకి చెందిన సభ్యుడిని ఉపసర్పంచ్ అభ్యర్థిత్వానికి ఎన్నికలో చడీచప్పుడు లేకుండా ఎన్నుకోవడం చర్చనీయాంశంగా మారింది,

# సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా పురం మాధవి రాజేశం

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని చాకుంట గ్రామ సర్పంచ్ పురం మాధవి రాజేశం లు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు గురువారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు సమావేశం ఏర్పాట్లు చేసుకోగా సర్పంచులందరూ ఏకగ్రీవంగా వారిని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కారాలను చేపడతానని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు వారు ఎన్నికకు సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్



రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

# పైడిపల్లి గ్రామంలో ఉద్రిక్తత

రీకౌంటింగ్ చేయాలనీ పోలింగ్ కేంద్రం ముందు ధర్నా

పోలీసుల పైకి రాళ్లు రువ్విన ఆందోళనకారులు

పోలీసులకు గాయాలు

పోలీసులు గాల్లోకి కాల్పులు





**వెల్గటూర్ ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ లో మండలం లోని పైడిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. బ్యా లట్ బాక్స్ లు బయటకు వెళ్లకుండా గ్రామస్తులు బస్సులను అడ్డు కుంటున్నారు. కొందరు పెద్ద తలకాయల జోక్యంతో చివరి నిమిషంలో సర్పంచ్ ఫలితాన్ని తారు మారు చేశారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థికి మద్దతుగా గ్రామస్తులు యువత పోలింగ్ సిబ్బందితో ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణ కాస్త ఉగ్ర రూపం దాల్చి బ్యాలెట్ బాక్స్ లు బయటకు రాకుండా పోలింగ్ కేంద్రం ముందు వందలాది మంది బైఠాయించి నిరసన కు దిగారు.. పోలీసులు రంగ ప్రవేశం చేసి యువతను చెదర గొడుతున్న పట్టు వీడని గ్రామస్తులు రెండు గంటలుగా న్యాయం కావా లని పోరాడుతున్నారు. రీ కౌంటింగ్ చేయాలని డి మాండ్ చేశారు. చివరకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి లాటిచార్జ్ చేసి గ్రామస్థులను చెదరగొట్టగా గ్రామస్తులు పోలీసులపై రాళ్లు రువ్వారు. పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. ఈ గొడవలో ఓ పోలీసు గాయలైనాయి కాగా చివరకు కొంతమంది యువకులను అదుపులోకి తీసుకొని బ్యాలెట్ బాక్స్ లను వెంటనే అక్కడి నుంచి పోలీసులు తరలించారు . పైడి పల్లి గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగానే ముగిశాయి.అయితే ఓట్ల లెక్కింపు లో కౌంటింగ్ కేంద్రం లోకి కొందరు పెద్ద తలకాయలు వెళ్లి ఫలితాన్ని చివరలో తారుమారు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రీ కౌంటింగ్ చేయాలని డిమాండ్ చేయడంతో గొడవ మొదలైంది. పోలింగ్ సిబ్బంది రీ కౌంటింగ్ కు ఒప్పు కోవటం లేదు.ఫలితంగా గ్రామస్తులంతా ఏకమై నిరసనకు దిగారు. మా ప్రాణం పోయిన బ్యాలెట్ బాక్స్ లు ఇక్కడి నుండి తీసుకెళ్ళ నివ్వమని గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ క్రమంలోనే గ్రామంలో ఉద్రిక్త వాతా వరణం నెలకొనగా పోలీసులు రంగ ప్రవేశం చేసి యువతను చెదర గొట్టారు. అయిన గ్రామస్తులంతా ఏకమై నిరసనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని తెగేసి చెప్పారు. మేము న్యాయ బద్ధంగానే ఫలితాల లెక్కింపు చేశామని ఆర్ ఓ చెప్పటం విశేషం. ఇదిలా ఉంటే పోలీసులు ప్రజలకు ఎంత నచ్చ చెప్పిన న్యాయం కావాలని మొండి పట్టు పట్టగా పోలీసులు ప్రజల మధ్యన తీవ్రమైన ఘర్షణ చెలరేగింది. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరుపగా ప్రజలు పోలీసుల పై రాళ్ళు కొవ్వారు ఈ ఘ ర్షణలో ఇటు పోలీసులు అటు గ్రామస్తులు భయపడ్డారు కాగా కొంత మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని బ్యాలెట్ బాక్స్ లను అక్కడి నుండి సురక్షితంగా తీసుకెళ్లారు. ఘర్షణ పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేశారు

# చదువుతోపాటు క్రీడల్లో సిద్ధార్థ విద్యార్థుల రాణింపు

సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** తమ సిద్ధార్థ విద్యా సంస్థలలో విద్యను అభ్య సిస్తున్న విద్యార్థులు చదువు తో పాటు క్రీడ రంగాల్లో రాణిస్తున్నారని సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు ఈ మేరకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించే క్రికెట్ పోటీలకు తమ పాఠశాలలో చదువు తున్న మృదుల్ విద్యార్థి ఎంపికయ్యారని పేర్కొన్నారు హైదరాబాద్ క్రికెట్



అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా స్థాయి జట్టు నుండి తమ పాఠశాల విద్యార్థి పాల్గొంటారని పేర్కొన్నారు తమ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులను అన్ని రంగాలలో అత్యున్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిద్ధార్థ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు విద్యార్థులకు కల్పించే వసతులలో వెనుకడుగు వేసేది లేదని తెలిపారు విద్యారంగంతోపాటు క్రీడా రంగాలలో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా క్రికెట్ జట్టుకు ఎంపికైన అన్నం మృదులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది డోర్ టు డోర్ సందర్శన

చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డోర్ టు డోర్ సందర్శించారు ఈ మేరకు లెప్రసీ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు పలువు రిని పరిశీలించి వాటిని గుర్తించి తగు సూచనలు చేశారు లెప్రసీ రుగ్మతలు ఉన్నవారు ఆసుపత్రిని సందర్శించి మాత్రలు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి ఏఎన్ఎం నల్లల పుష్పలత పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు



# న్యాయవాదులు పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించాలి

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన న్యాయవాదులకు సన్మానం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన న్యాయవాదులు ఆయా గ్రామ ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ, మంచి పేరు సంపాదించుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తూ దుంద్రపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన జంగం అంజయ్యను, వివిధ గ్రామాల వార్డు సభ్యులుగా గెలుపొందిన మారుమొఖం అనిల్ కుమార్, ఖన్నం అనిల్ , తోట శేఖర్ లను గురువారం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్



అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన న్యాయవాదులు ప్రజలకు సేవలందిస్తూ, రాజకీయ విలువలను పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కోళ్ల శ్రీనివాస్, పర్లపల్లి అంజయ్య, పెంటరాజు, జక్కుల పద్మ తదితరులున్నారు.

# వేములవాడ అర్బన్ మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఏటి యాదవ్

**అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండల సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షులుగా షాబాష్‌పల్లి సర్పంచ్ ఏటి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవాడలో అర్బన్ మండల సర్పంచుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా మొదటి రెండున్నర సంవత్సరాల పాటు శభాష్ పల్లి సర్పంచ్ అన్నబోయిన తిరుపతి యాదవ్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా ఉంటుండగా తర్వాతి రెండున్నర సంవత్సరాల పాటు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా ఆరేపల్లి సర్పంచ్ ఇటిక్యాల రాజు కొనసాగుతారని తీర్మానం చేశారు. ఉపాధ్యక్షులుగా అనుపురం సర్పంచ్‌శేర్ల రాజేశ్వరి మల్లేశం, కొడుముంజ సర్పంచ్ కదిరే రాజు,



ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి మధు కిరణ్మయి, అధికార ప్రతినిధి గా గుర్రం వానిపల్లి సర్పంచ్ జ్వాల స్వాతి సురేష్ రెడ్డి, కార్యదర్శిగా మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, ముఖ్య సలహాదారు ఇటిక్యాల రాజు లను నియమించారు. నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసం ఉత్సవాలు

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల, బండపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసం మాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీ రోజు ఆలయంలో సుప్రభాత సేవ కాలంలో ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు, కందాలై రమణాచార్యుల ఆధ్వర్యంలో తిరుప్పావై పాశురములు ప్రబంధకాన్ని పఠిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి నూతంగా ఎన్నికైన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారుగ్రామ ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర వార్డు సభ్యులు బెదిరే మహిపాల్, కులేరి రవి, నంద్యాడపు రజిత, లోకుర్తి శంకర్ లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సత్కరించారు. గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు



# ప్రజలంతా కాంగ్రెస్ వైపే

**అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్న ప్రజాప్రతినిధులు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మామిడిపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు**

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయము సాధించడమే దానికి నిదర్శనమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బెదిరే మహిపాల్, కులేరి రవి, నంద్యాడపు రజిత, లోకుర్తి శంకర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఆది శ్రీనివాస్ పార్టీలోకి ఆహ్వానించారు. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను చూసి జరిగిన స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు అన్నారు. ప్రజలమిచ్చే పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో నెలకొంటున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్చుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలు అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నూతన పాలకవర్గాన్ని అయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# వేములవాడలోఅక్యుప్రేషర్, అయస్కాంత వైబ్రేషన్ థెరపీ ఉచిత హెల్త్ క్యాంపు

**జనవరి 1 నుండి 6 వరకు**

**వేములవాడ మున్నూరు కాపు సత్రంలో వైద్య శిబిరం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడలో జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జరుగు ఉచిత ఆరోగ్య క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సత్రం అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ముకేష్ చౌదరి అక్యుప్రేషర్లో డి.ఏ.టీ.మరియు గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో పాల్గొని మోకాలి నొప్పులు, ఉభకాయం, రక్తపోటు, మధుమేహం, తదితర దీర్ఘకాలిక రోగాలకు పూర్తిగా ఉచితంగా చేస్తున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జబ్బులు ఉన్నవారికి చికిత్స పూర్తిగా ఉచితమని, ఒకేసారి రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు మాత్రం చెల్లించాలని, వ్యాధులకు మందులు లేకుండా చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని, జనవరి 1 నుండి జనవరి 6 వరకు ఉదయం 8.00 గంటలనుండి 2.00 గంటల వరకు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు చికిత్స చేస్తారని నిర్వాహకులు తెలిపారుఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలాస నరేందర్, వెంకటేశం, మారం కుమార్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

**సెస్ ఏడిఈ గంగధర్**

చందుర్తి :ప్రభాతవార్త:

విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వేములవాడ సెస్ ఏడిఈ గంగాధర్ అన్నారు. చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో సెస్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొలం బాట కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పొలం బాట కార్యక్రమంలో లూజ్ లైన్లతో ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసేందుకు పొలం బట కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా లేదా అనే అభిప్రాయాలను తెలుసుకోవడానికి రైతు పొలం బాట ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు ప్రతి రైతు విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. సెస్ విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని తెలిపారు. వర్షాలు పడే సమయంలో విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టరాదని, సొంతంగా ప్రయోగాలు చేయరాదని సూచించారు. విద్యుత్ సమస్యలపై అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ మహేష్, నాయకులు చిలుక అంజిబాబు, రవి, సంటి ప్రసాద్ సెస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వేలం పాటను వ్యతిరేకించండి

మణుగూరును రక్షి        ంచండి

సింగరేణికి బ్లాకులు కేటాయించాల్సిందే

టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేస్) అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మణుగూరులో బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ సింగరేణి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే కుట్రగా మారిందని ఆయన ఆరోపించారు.గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి వేలాల్లో పాల్గొనకుండా అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, అప్పట్లో రెండు బ్లాకులు వేలానికి వచ్చినప్పటికీ ఒక్క బొగ్గు గడ్డ కూడా తీయనివ్వలేదని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు వేలంలో పాల్గొనాలని యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం దుర్మార్గమని విమర్శించారు. ఒకప్పుడు వ్యతిరేకించిన వారే ఇప్పుడు రాజకీయ పొత్తుల పేరుతో వేలానికి మద్దతివ్వడం దారుణమన్నారు.

### మణుగూరు బ్లాక్‌పై అనుమానాలు

ప్రస్తుతం మణుగూరు బొగ్గు బ్లాక్‌కు ఏడు దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోందని, వీటిలో సింగరేణి, జెన్‌కోతో పాటు అదానీ, ఏఎంఆర్ మెగా సంస్థలు సహా మరికొన్ని కంపెనీలు పోటీలో ఉన్నాయని రాజిరెడ్డి తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వేలం జరిగితే బ్లాక్ తప్పనిసరిగా సింగరేణికే వస్తుందన్న హామీ ఎక్కడా లేదన్నారు. బొగ్గు తవ్వే నైపుణ్యం, యంత్రాలు, అనుభవజ్ఞులైన కార్మికులు సింగరేణికి ఉన్నప్పటికీ ఎందుకు ప్రైవేటు సంస్థలను అనుమతిస్తున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివెనుక



పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు.

### కార్మికుల భవిష్యత్తుపై ప్రభావం

ఒకవేళ మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి కాకుండా ప్రైవేటు సంస్థలకు లేదా జెన్‌కోకు కేటాయిస్తే అక్కడ పనిచేస్తున్న రెండు నుంచి మూడు వేల మంది కార్మికుల భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించాలన్నారు. జెన్‌కోకు టెక్నాలజీ లేకపోవడంతో చివరకు ఇతర ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించే ప్రమాదం ఉందని తెలిపారు. అలా జరిగితే సింగరేణి బలహీనమై కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకమవుతుందన్నారు.

### 'రింగ్'గా టెండర్లు.. కుట్ర ఆరోపణలు

ఇటీవల టెండర్ ప్రక్రియలో కొత్త నిబంధనల పేరుతో కొద్ది సంస్థలకే అవకాశం కల్పిస్తున్నారని, ఇది ప్రభుత్వ అనుకూల శక్తులకు లాభం చేకూర్చే విధంగా ఉందని రాజిరెడ్డి ఆరోపించారు. ఇన్స్పెక్షన్‌కు వచ్చిన అన్ని సంస్థలకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కొందరికే ఇవ్వడం ద్వారా పోటీని తగ్గిస్తున్నారని చెప్పారు. దీని వల్ల కొన్ని సంస్థలు కలిసి అధిక రేట్లు వేసి సంస్థకు నష్టం కలిగించే 'రింగ్'గా వ్యవహరిస్తున్నాయన్నారు.సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కే. సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, జావేద్ పాషా, కోశాధికారి చెల్పూరి సతీష్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్‌రెడ్డి, వాసార్ల జోసెఫ్, జనగామ మల్లేష్, పల్లె సురేందర్, రెహమాన్, దేవేందర్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా గోవిందుల సదానందం

ముత్తారం,ప్రభాతవార్త:



పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గోవిందుల సదానందం (ఆనంద్) నియమితులయ్యారు. బుధవారం రాత్రి మచ్చుపేట గ్రామంలో పెరిక కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన పెరిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్స్ ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య వర్మ, ప్రధాన కార్యదర్శి కర్రె సురేందర్, రాష్ట్ర వికలాంగుల చైర్మన్, పెరిక కుల సాధన కమిటీ అధ్యక్షులు ముత్తినేని వీరయ్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందుల సదానందం (ఆనంద్) మాట్లాడుతూ పెరిక కులస్తుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా వెంటుండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కులస్తులు దుండె రాజేందర్, బత్తుల రమేష్, అలిశెట్టి రామస్వామి, చీదర్ల స్వామి, దుండె రాజయ్య, బొడ్డు రవీందర్ తదితరులున్నారు.

# ఆర్జీ-1లో 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరి ఖని, ప్రభాత వార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో, డా. శ్రీ విశ్వనాథ మహర్షి మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఈ నెల 19 ,శుక్రవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో జరుగుతుందని వెల్లడించారు. శిబిరంలో ఆయుర్వేద నిపుణులు వివిధ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ముఖ్యంగా చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, రక్తపోటు, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, ఆస్తమా, మహిళలకు సంబంధించిన వ్యాధుల నివారణకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని తెలిపారు. మందులకు మాత్రం నామమాత్రపు ధర మాత్రమే వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు.వైద్య శిబిరానికి సంబంధించిన వివరాలకు డా. శ్రీ విశ్వనాథ మహర్షి  సెల్ నంబర్ 98495 74706 ను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత ప్రాంతాలు మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# రాఘవాపూర్ సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ బలపరచగా పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ సర్పంచ్‌గా ఎన్నికైన తాటిచెట్టు చామంతి శ్రీకాంత్‌ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్య, కుమారస్వామి, రామస్వామి, బిఆర్ఎస్ నాయకులున్నారు.

# నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

గ్రామాల అభివృద్ధికై కృషి చేయాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజకవర్గంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పలు గ్రామాల సర్పంచులు గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో సర్పంచ్‌లు హన్మంతునిపేట మేడగోని శ్రీనివాస్, కొత్తపల్లి పెరిక రిబ్కా సంతోష్, కనగర్తి ఎడెల్లి శ్రీదేవి శంకర్, బ్రాహ్మణపల్లి మేకల రోజా రాణి విజయ్, మారేడుగుండా దేవేంద్ర నాగరాజు తదితరులున్నారు.

# బిజెపి బలపరచగా సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిజెపి బలపరచగా నిమ్మనపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన వేల్పుల రమేష్, భొంపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన దాడి మోనిక సంతోష్‌లను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గాని అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన గాని అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, రామన్న, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, ముంజ రాజేంద్రప్రసాద్, గాదసి సతీష్, సిలారపు  మహేష్, ఆనందరావు, నవీన్, సతీష్, కుక్క అంజి, అనాసి వంశీ, అనుదీప్ తదితరులున్నారు.



# పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలవుతున్న పతకాలపై అవగాహన



ముత్తారం, ప్రభాతవార్త:

పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలవుతున్న పతకాలపై ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో గురువారం అవగాహన కల్పించారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వంగ స్వప్న మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జీవిత బీమా యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బూర్ల రాజేందర్, గ్రామస్తులున్నారు.

# 20న ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

ఈ నెల 20న సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఆయుర్వేద వైద్యుడు విశ్వనాథ మహర్షిచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, ఆస్తమా, చర్మ వ్యాధులు మొదలైన వాటికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గొల్లపల్లిలో విజయోత్సవ ర్యాలీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియడంతో గురువారం ఎన్నికల కోడ్ ఎత్తి వేశారు. మండలంలో నీ 27 గ్రామ గ్రామపంచాయతీలలో విజయం సాధించిన సర్పంచ్ లు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులతో కలిసి మండలం లోని గ్రామాలలో విజయోత్సవ ర్యాలీ లు నిర్వహించారు.బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల లో గొల్లపల్లి లో నల్ల నీరజ సతీష్ రెడ్డి 583 ఓట్ల ఆధిక్య తో విజయం సాధించారు.గురువారం సాయంత్రం ఉపసర్పంచ్ , వార్డు సభ్యుల తో కలిసి మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయం లో ఆంజనేయ స్వామి దర్శనం అనంతరం గ్రామ ప్రజలతో డీజే చప్పుళ్ళతో గ్రామం లో వాడ వాడ లో ఇంటింటికి తిరుగుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచి అభివృద్ధి లో ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని ప్రజలకు హామీ



ఇచ్చారు.ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త



మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచుల ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గొల్లపల్లి లో గురువారం శాలువాలతో సత్కరించారు.గ్రామాలు అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇస్రాజ్పల్లి సర్పంచ్ గోస్కుల జలంధర్,మాజీ అధ్యక్షుడు బొల్లం రమేష్, చెందోళి ఫాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు,నూతనంగా గెలిచిన సర్పంచులు గోలి గంగరెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్, సిద్ధెంకి లక్ష్మిమల్లారెడ్డి,చిట్యాల సౌందర్యసురేష్,యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,నవ్వ అంజయ్య,మాజీ సర్పంచులు కచ్చు లక్ష్మికొమురయ్య, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్,కందుకూరి చిరంజీవి ,బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు ఆవారి చందు, బి ఆర్ ఎస్ నాయకులు మాదాసు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాపై తాసిల్దార్‌కు వినతి

ప్రభాతవార్త కోనరావుపేట:

తన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని గురువారం డిప్యూటీ



తాసిల్దార్ ప్రవీణ్ కు వినతి పత్రం అందజేశారు మండలంలోని మంగళ పల్లె గ్రామానికి చెందిన వెలిచాల నర్సయ్య అనే రైతు భూమి సర్వే నెంబర్ 80 సి 74 సీలో ఉన్న తమ మూడు గుంటల పట్టా భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ పట్టా చేసుకున్నాడని వెంటనే రద్దుచేసి తిరిగి తనకు పట్టా చేసి తగిన చర్యలు తీసుకొని బాధ్యునిపై క్రిమినల్ కేసు విధించాలని రెవెన్యూ అధికారులను కోరాడు

## ఆర్జీ-1లో 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాత వార్త:**సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో, డా. శ్రీ విశ్వనాథ మహర్షి మాత రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఈ నెల 19 ,శుక్రవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో జరుగుతుందని వెల్లడించారు. శిబిరంలో ఆయుర్వేద నిపుణులు వివిధ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ముఖ్యంగా చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, రక్తపోటు, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, మహిళలకు సంబంధించిన వ్యాధుల నివారణకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని తెలిపారు. మందులకు మాత్రం నామమాత్రపు ధర మాత్రమే వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## మార్గదర్శి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ విద్యార్థులు లీడ్ ఛాంపియన్షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి తెలిపారు. హైదరాబాదులో విద్యా ర్థులకు నిర్వహిం చిన వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నట్లు తెలిపారు వీరిలో ఐదవ తరగతి ఆసరి మహంత్(ధర్మారం)ఆముద మం జునాథ్ (కోనరావుపేట)ఎల్ కే జీ తాటికొండ శ్రేయాన్షి (శివంగలపల్లి) ప్రదర్శనలు పలు వురిని ఆకట్టుకున్నాయన్నారు.విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీయడమే బాధ్యతన్నారు. పిల్లలను అన్ని రంగాలలో తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉంటుందని, పిల్లలకు చదువు ఒక్కటే కాకుండా ఇలాంటి అన్ని రంగాలపైన నైపుణ్యతను కల్పిస్తామన్నారు.

## వేములవాడ అర్బన్ మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఏటి యాదవ్

**-అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:




వేములవాడ అర్బన్ మండల సర్పంచ్ ల ఫోరం నూతన అధ్యక్షులుగా షాబాష్ పల్లి సర్పంచ్ ఏటి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవాడలో అర్బన్ మండల సర్పంచుల సమావేశంలో నూతన కార్య వర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా మొదటి రెండున్నర సంవత్సరాల పాటు శభాష్ పల్లి సర్పంచ్ అన్నబోయిన తిరుపతి యాదవ్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా ఉంటుండగా తర్వాతి రెండున్నర సంవత్సరాల పాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడుగా ఆరేపల్లి సర్పంచ్ ఇటిక్యాల రాజు కొనసాగు తారని తీర్మానం చేశారు. ఉపాధ్యక్షులుగా అనుపురం సర్పంచ్‌శేర్ల రాజేశ్వరి మల్లేశం, కొడుముంజ సర్పంచ్ కదిరే రాజు, ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి మధు కిరణ్మయి, అధికార ప్రతినిధిగా గుర్రం వానిపల్లి సర్పంచ్ జ్వాల స్వాతి సురేష్ రెడ్డి, కార్యదర్శిగా మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, ముఖ్య సలహాదారు ఇటిక్యాల రాజులను నియమించారు. నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.

# ధర్మపురి వార్త

## వైభవంగా మహాలింగార్చన

ధర్మపురి,ప్రభాతవార్త





మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం మహాలిం గార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిం చారు. సాయంత్రం వేళలో అర్చకులు,వేద పండితులు రుద్ర నమకం చమకం,మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం ,పురుష సూక్తంతో మహాలింగార్చన లింగార్చన నిర్వహించిన అనంతరం హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో రామలింగేశ్వర స్వామి ఆల యంతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## గెలుపొందిన సర్పంచులకు సన్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి, నందగిరి ఐతుపల్లి దోమలకుంట మేక వెంకయ్య పల్లి ,ఏడు మోటాలపల్లి రాజా రాంపల్లి నరసింహుని పేట, రాములపల్లి వెంగలాయిపేట ఎల్లాపూర్ గ్రామాలలో గెలిచిన సర్పంచ్ ,ఉప సర్పంచ్‌లకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ రాములు గౌడ్ ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ 23 గ్రామాలకు 16 గ్రామాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వెలుతురే లేని మండల పరిషత్ కార్యాలయం

**పనిచేయని ఐమాక్స్ లైట్లు, ప్రజలకు ఇబ్బందులు!**

ప్రభాత వార్త కోనరావుపేట:



అంధకారంలో ప్రభుత్వ కార్యాలయాలు ఐమాక్స్ లైట్లు అలంకరణ ప్రాయంగా ఉన్నాయి చుట్టూ చెట్లు మధ్యలో ఉండడంతో లైట్ల వెలుతురు రాక కార్యాలయం ముందు నుండి వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది చూ స్తూ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు వెంటనే ఐమాక్స్ లైట్లను వెలిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఈటల చరిష్మా తో బిజెపికి మెజారిటీ సర్పంచ్ స్థానాలు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని, మెజార్టీ సర్పంచ్ స్థానాలు ఎంపి ఈటల చరిష్మాతో సాధించి మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. జమ్మికుంట లో బిజెపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఘన విజయం సాధించారని, కొన్ని గ్రామాల్లో బిజెపి మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని వారు తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ కి అండగా, బిజెపి వైపు వుంటారనడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనం అని నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పైన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పని చేయాలని వారు కోరారు. ప్రతిపక్ష పార్టీలు పని కట్టుకుని ఈటల రాజేందర్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇవి ఎక్కువ రోజులు నడవవని వీటిని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన చిగురుమామిడి స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తన విధులను మరిచి అక్కడ సర్పంచ్ గా పోటీ చేసిన ఒక అభ్యర్థికి మద్దతుగా వారి ఇంటికి వెళ్లి కూర్చోవడం జరిగిందని, అక్కడ ఎం జరిగిందో కానీ బయటకు వచ్చిన తర్వాత ఆ పోలీస్ అధికారి బిజెపి బలపరిచిన అభ్యర్థి రాములు ఇంటి దగ్గర పోలీస్ ఫోర్స్ పెట్టి మా అభ్యర్థిని బయటకు రాకుండా అడ్డుకున్నాడని గౌతమ్ రెడ్డి ఆరోపించాడు. వెంటనే దీనిపైన పోలీస్ అధికారులు విచారణ జరిపి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు రమా రెడ్డి, ఇటుకాల స్వరూప, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజు, గుండేడు సర్పంచ్ మేకల సుజాత రవి, భీంపల్లి ఉప సర్పంచ్ మునిగే రాజు, మోటం వెంకటేష్, కొమ్ము అశోక్, పల్లపు రవి, మోతే స్వామి, రవి చందర్ రెడ్డి, మోడెమ్ రాజు, ఉడుగుల రవి, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, బొజ్జ శరత్, గోవింద రెడ్డి, పోడేటి అనిల్, పసునుటి శివ, బల్సుకూరి సురేష్, గుర్రపు పరశురామ్, నాగపూరి విజయ్, సమ్మిరెడ్డి, లల్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా

సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త :

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్(ఈ డి) దాఖలు చేసిన ఛార్జిసీటును డిల్లీ హై కోర్టు పరిగణలోకి తీసుకోకపోవడం స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలతో రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను వేధించడాన్ని నిరసిస్తూ జిల్లా బిజెపి కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఈడి దాఖలు చేసిన చార్జి సీటు ను ఢిల్లీ హై కోర్టు పరిగణలోకి తీసుకోకపోవడం మోడీ,అమిత్ షా లకు చెంపపెట్టు లాంటిది అన్నారు.మోదీ,అమిత్ షా దర్యాప్తు సంస్థలను తమ ప్రతీకార రాజకీయాల కోసం వాడుకుంటున్నారు అని అన్నారు .ప్రశ్నించే గొంతలను మోడీ ప్రభుత్వం అణిచివేస్తుంది అన్నారు.సోనియా గాంధీ ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్న వదులుకున్నారని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుంది అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద ప్రజల నోటి బుక్కను కేంద్రం లాక్కుంటుందన్నారు.శ్రీరాముడు అందరి వాడు కానీ బీజేపీ కేవలం రాజకీయాల కోసమే వాడుకొంటుంది అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ స్థానం ఏంటో అందరికి తెలిసిందే




అన్నారు.స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెంట్లను దాటి నాలుగవ స్థానానికి పరిమితం అయ్యింది అన్నారు.కానీ కొందరు బీజేపీ నాయకులు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు అని అన్నారు.మోడీ గద్దె దిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు.అసలు స్వాతంత్ర్య ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని బీజేపీ స్వతంత్ర్య నాటి పత్రిక పై మాట్లాడడం దారుణం అన్నారు. ఈ ధర్నాలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కటకం మృత్యుంజయం, స్వరూప , చందన , సూర దేవరాజు, గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య , గొట్టే రుక్మిణి, కళ్యాణ్, శ్రీకర్, దేవదాసు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వేగవంతంగా ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమావేశం దేవస్థానం అతిథి గృహంలో గురువారం నిర్వహించారు. ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధి పనులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సంప్రదాయ శైలిని కాపాడుతూ పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి సెక్షనల్ ఇంజనీర్ కె. రాము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. నరసింహ చారి

స్ట్రక్చరల్ కన్సల్టెంట్ శ్రీధర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డీఈఈ శాంతయ్య, భవనాల కాంట్రాక్టర్లు, దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి. అశోక్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలో నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు 112011 తరువాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డు జిరాక్స్ తో రిపోర్ట్ చేయాలని సూచించారు.

# సర్పంచ్ ఎన్నికలలో బీసీలదే హవా

- జిల్లాలో 385 గ్రామపంచాయతీలు
- బీసీలు 224 సర్పంచ్‌లుగా గెలుపు
- ఎస్టీలు 31 ఎస్సీలు 81 ఒక మంది సర్పంచులుగా గెలుపు
- జిల్లా లో జనరల్ స్థానాలు 198 ఓసీలు 49 మంది సర్పంచులు మాత్రమే గెలుపు
- జనరల్ స్థానాల్లో 236 మంది బీసీ సర్పంచులు గెలుపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




గ్రామపంచాయతీ ఎన్నికలలో హోరాహోరీ ప్రచారాలు జరుగగా సర్పంచ్ పదవికై వారికి కేటాయించిన రిజర్వేషన్లో సీట్లు గెలుచుకొని జనరల్ స్థానంలో అనేకంగా గెలుచుకున్నారు. కాలా జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండాలా 385 గ్రామపంచాయతీలు ఉండగా 607263 మంది ఓటర్లు ఉన్నారు .కాక జిల్లాలో మూడు దాపా లుగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలపాక కులాల వారీగా రిజర్వేషన్లు కేటాయించగా బీసీలకు 98, ఎస్సీలకు 72 ఎస్టిలకు 27, అన్ రిజర్వుడు జనరల్ 188 మొత్తం 385 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్ సర్పంచ్ స్థానాలు కేటాయించారు.నిబంధన ప్రకారం ఆ యా గ్రామాల వారిగా రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు నామినేషన్లు వేసి గుర్తులు కేటాయించగా తీవ్రప్రచారాలు చేసి గెలుపొందారు.కాగా గ్రామపంచాయతీ ఎన్నికలు సర్పంచ్ వార్డ్ మెంబర్ ప్రచారాలు హోరాహోరీగా సాగాయి .ఈనెల 11న మొదటి దబా 14న రెండవ దాప 17న మూడోదాపా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. కాగా మొదటి దఫా ఈ నెల 11 సర్పంచ్ ఎన్నికలలో కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి కథలాపూర్ భీమారం మండలాలలో ఎన్నికల నిర్వహించారు అలాగే రెండో దఫాలో ఈ నెల 14 న జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల అర్బన్ జగిత్యాల రూరల్, రాయికల్ సారంగాపూర్ బీర్పూర్ చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మల్యాల మండలాలలో నిర్వహించారు అలాగే మూడోదఫా ఈ నెల 27 ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి బుగ్గారం గొల్లపల్లి వెల్కటూర్ ఎండపల్లి పెగడపల్లి మండలాలలో ఎన్నికలు నిర్వహించారు. కాగా జగిత్యాల జిల్లాలలో ఎస్సీ72, ఎస్టీ27 బీసీ 98 వారికి కేటాయించిన స్థానాలలో సర్పంచుల గెలుపొందారు. అలాగే 188 అన్ రిజర్వుడు జనరల్ స్థానాలు కేటాయించారు అందులో ఎస్సీలు 9 ఎస్టీలు 4 బీసీలు 126 మంది సర్పంచ్లుగా గెలుపొందారు.188 అన్ రిజర్వుడు జనరల్ జనస్థానాలలో 49 మంది మాత్రమే ఓసీలు సర్పంచుల గెలుపొందారు. అందులో నాలుగు గ్రామాలలో జనరల్ స్థానాలు ఉన్నప్పటికీ ఒకరు కూడా ఓసీలు సర్పంచులుగా గెలుపొంద లేదు అందులో జగిత్యాల అర్బన్ 3 జనరల్ స్థానాలు బుగ్గారం మండలంలో 5 జనరల్ స్థానాలు రాయికల్ మండలంలో 14 జనవరి స్థానాలు వెల్కటూర్ మండలంలో 10 జనరల్ స్థానాలు అప్పటికి నాలుగు గ్రామాలలో ఒకరైన ఓసి కులస్తులు సర్పంచులుగా గెలుపొందలేదు. కాగా జిల్లాలో బీసీలకు 98 సర్పంచ్ స్థానాలు కేటాయించగా అవి గెలుపొందడంతో పాటు జనరల్ స్థానంలోని 126 గెలుపొందడంతో మొత్తం 224 మంది బీసీ సర్పంచులు గెలుపొందారు. చాలా జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు కేటాయించిన లతోపాటు అదనంగా జనరల్ లో ఎస్టీలు 4 ఎస్సీలు 9 బీసీలు 126 జిల్లాలో అత్యధిక సర్పంచ్లుగా బీసీలు 224 మంది గెలుపొందడంతొ జిల్లాలో బీసీ సర్పంచుల హవా ఎక్కువగా ఉన్నదని పలువురు చర్చించుకుంటున్నారు.